

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 125 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 24 డిసెంబర్ 2024 | వెల : 4/-

# గాంధీ భవన్‌కు అల్లు అర్జున్ మామ

**ఫోన్ చేసి మాట్లాడిన టీపీపీసీ అధ్యక్షుడు**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అందుబాటులో లేకపోవడంతో దీపాదాస్ మున్షీని కలిసి మాట్లాడిన చంద్రశేఖర్ రెడ్డి**





హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీని హీరో అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ నేత చంద్రశేఖర్ రెడ్డి గాంధీభవన్‌లో కలిశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సీడబ్ల్యూసీ సభ్యుడు కొప్పుల రాజు, దీపాదాస్ మున్షీ ఉన్నారన్న సమాచారంలో ఆయన గాంధీభవన్ వెళ్లారు. కానీ ఆయన వచ్చిన సమయంలో పీసీసీ అధ్యక్షుడు మీడియా సమావేశంలో ఉన్నందున దీపాదాస్ మున్షీని కలిసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మహేశ్‌కుమార్ గౌడ్ చంద్రశేఖర్ రెడ్డికి కాల్ చేశారు. చంద్రశేఖర్ రెడ్డికి దీపాదాస్ మున్షీతో అంతగా పరిచయం లేకపోవడంతో కొద్దిసేపు మాట్లాడి వెళ్లిపోయారు.

- మిగతా3లో



## యూపీలో భారీ ఎన్‌కౌంటర్

- హతమైన ముగ్గురు ఖలిస్థానీ ఉగ్రవాదులు..
- పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ పోలీస్ పోస్ట్‌పై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు
- ఎన్‌కౌంటర్ తర్వాత నిందితుల నుంచి రెండు ఏకే-47 రైఫిళ్ల, రెండు గ్లోక్ పిస్టల్స్, మందుగుండు సామగ్రిని స్వాధీనం

# సంధ్య ఘటనను రాజకీయం చేయడం సరికాదు

- శ్రీతేజ్‌కు రూ.50లక్షల చెక్కు అందించిన మైత్రీ మూవీస్
- అల్లు అర్జున్ ఇంటిపై దాడిని ఖండించిన కోమటిరెడ్డి
- శ్రీతేజ్ కోలుకోవడానికి చాలా సమయం పట్టేలా ఉందన్న మంత్రి
- కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజను పరామర్శించిన మైత్రీ మూవీస్ నిర్మాత నవీన్, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- అల్లు అర్జున్ ఇంటిపై దాడిని ఖండించిన మంత్రి






హైదరాబాద్

సంధ్య థియేటర్లో జరిగిన ఘటన అంశంపై ప్రతిపక్షాలు రాజకీయాలను చేసి రాద్ధాంతం చేయడం మానుకోవాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సికింద్రాబాద్? కిమ్స్ హాస్పిటల్?లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్?ను పుష్ప సినీ నిర్మాత నవీన్?తో కలసి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించారు. మైత్రి మూవీ క్రియేషన్స్ తరపున నిర్మాత నవీన్, శ్రీతేజ్? కుటుంబానికి 50 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. అల్లు అర్జున్? ఇంటిపై దాడి ఘటనపై ఆయన స్పందించారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి ఘటనను ఖండిస్తున్నా అల్లు అర్జున్ ఇంటిపై విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు దాడి చేయడాన్ని ఖండిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సినీ హీరోల, నిర్మాతల ఇళ్లపై దాడి చేయడం, వ్యక్తిగతంగా దూషించడం సరికాదన్నారు. అలా చేస్తే చర్యలు తప్పవని, చట్టాన్ని చేతిలోకి తీసుకునే ప్రయత్నం మానుకోవాలన్నారు. ఇలాంటి ఘటనల విషయంలో పోలీసు శాఖ చూసుకుంటుందని అన్నారు. తెలంగాణలో సినీ పరిశ్రమను అన్ని రకాలుగా ప్రోత్సాహాన్ని అందించి ముందుకు తీసుకెళ్తామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం

- మిగతా3లో



## వందే భారత్ తొలి స్లీపర్ రైలు వచ్చేస్తోంది..!

- ట్రయల్ తర్వాత రైళ్లు వివిధ నగరాల మధ్య రాకపోకలు
- భారతదేశపు తొలి స్లీపర్ వందే భారత్ రైలు త్వరలో ట్రయల్ రన్
- దేశంలోని వివిధ రైల్వే జోన్ల నుంచి రైల్వేబోర్డుకు భారీగానే ప్రతిపాదనలు
- ప్రధానంగా బెంగళూరు, ఢిల్లీ, ముంబయి నుంచి ప్రారంభించేందుకు ఎక్కువగా అవకాశాలు

# రేవంత్ మెగా హీరో

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై నెట్టింట ప్రశంసలు**

**శభాష్ రేవంత్ రెడ్డి.. అదీ దెబ్బ అంటే అని కామెంట్స్**

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై నెట్టింట ప్రశంసలు కనిపిస్తున్నాయి. శభాష్ రేవంత్ రెడ్డి.. అదీ దెబ్బ అంటే అని కామెంట్స్ వినపడుతున్నాయి. నిజానికి నిన్న అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో తప్పేముంది? అందులో నిజాలను ఎవరు అంగీకరించినా.. అంగీకరించకపోయినా అందులో నూటికి నూరుపాళ్లు నిజం ఉంది. ఒక ప్రాణం విలువను సినిమా టిక్కెట్ ను చించినట్లు చించి అవతలపడేయడం ఎంత వరకూ సమంజసం అని కూడా కొందరు ప్రశ్నిస్తున్నారు. టాలీవుడ్ లో హీరోలను, అందులోనూ మెగా కుటుంబాన్ని ఎదుర్కొనాలంటే ఎంతో కొంత ధైర్యం కావాలి. మెగా ఫ్యాన్స్ ను రాజకీయంగా దూరం చేసుకోవడానికి కూడా ఏ రాజకీయ పార్టీకి చెందిన నేత సాహసించరు.కానీ రేవంత్ రెడ్డి మాత్రం అంతటి ధైర్యాన్ని ప్రదర్శించారు. రేవంత్ ను పొగడ్తలతో ముంచెత్తడం కాదు కానీ.. ఒక సినిమాకు సంబంధించి బెనిఫిట్ షో కు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. టిక్కెట్ ధరలు భారీగా పెంచుకోవడానికి అంగీకరించిందీ ప్రభుత్వమే. కానీ అప్పుడు నిజానికి సినిమా హీరో ఏం చేయాలి? లేదా టాలీవుడ్ ఏం చేయాలి? ఒక పదకొండు గంటలు జైలులో అదీ న్యాయస్థానం రిమాండ్ విధిస్తే ఉండి వస్తే ప్రపంచమే మునిగిపోయినట్లు, ఇక ఎంతో అన్యాయం జరిగినట్లు అంతా ఒక్కటై అల్లువారి ఇంటికి పెద్దల నుంచి పిల్లల వరకూ క్యూ కట్టారు. సానుభూతి ప్రకటించారు.

- మిగతా3లో





## రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధం

- అల్లు అర్జున్ ఎపిసోడ్.. కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం
- ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని
- ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలి
- పదేళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సాధించింది ఏం లేదు
- రెండు పార్టీలు ప్రజలను నమ్మించి మోసం చేశాయి

హైదరాబాద్

సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి బన్నిని విడుదల చేశారు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంపై మాట్లాడారు. అయితే ఈ ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మరోసారి స్పందించారు. బీజేపీ కేంద్ర

- మిగతా3లో



## షేక్ హసీనాను అప్పగించండి

- భారత్‌కు లేఖ రాసిన బంగ్లాదేశ్
- బంగ్లాదేశ్‌లో ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తడంతో.. హసీనా దేశం విడిచి వెళ్లారు.
- గత ఆగస్టు 5వ తేదీ నుంచి ఇండియాలోనే నివసిస్తున్నారు.

## ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం

- 71 వేల మంది యువతకు జాబ్ లెటర్‌లు ఇచ్చిన ప్రధాని
- భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం
- రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నాం
- గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోంది
- ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుంది



# ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం

ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. ప్రధాని మాట్లాడుతూ భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు.

**ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే**

రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికీ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఇది స్వతహాగా భారీ రికార్డు అని ప్రధాని అన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో



ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**యువతను కేంద్రంగా చేసుకుని**

పారదర్శకమైన సంప్రదాయం నుంచి వస్తున్న యువత పూర్తి భక్తి, నిజాయితీలతో దేశ సేవలో నిమగ్నమై ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు ప్రధాని అన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారత్ ప్రచారం, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి స్కీమ్ యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించినట్లు వెల్లడించారు.

**స్టార్టప్ వ్యవస్థలో..**

అంతరిక్ష రంగంలో భారత్ తన విధానాలను మార్చుకుంది. భారతదేశం తన రక్షణ రంగంలో తయారీని ప్రోత్సహించింది. దీనిలో యువత ఎక్కువగా లాభపడింది. నేడు భారతదేశ యువత కొత్త విశ్వాసంతో నిండి ఉంది. ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం రెపరెపలాడుతోంది. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అవతరించామని ప్రధాని గుర్తు చేశారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా ఉంది. ఈ క్రమంలో ఒక యువకుడు తన సొంత స్టార్టప్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, వారు పూర్తి పర్యావరణ వ్యవస్థను పొందుతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేడు దేశంలోని వేలాది మంది యువత జీవితాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని పేర్కొన్నారు.

**ప్రతి రంగంలో కూడా..**

భారతదేశం మొబైల్ తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించిందని ప్రధాన మంత్రి అన్నారు. నేడు, పునరుత్పాదక ఇంధనం నుంచి సేంద్రీయ వ్యవసాయం వరకు, అంతరిక్ష రంగం నుంచి రక్షణ వరకు, పర్యాటకం నుంచి వెల్‌నెస్ వరకు, దేశం ప్రతి రంగంలో కొత్త శిఖరాలను చేరుకుంటోందని మోదీ వెల్లడించారు. ఈ క్రమంలో దేశ నిర్మాణం, స్వయం సాధికారతలో యువత భాగస్వామ్యానికి అర్థవంతమైన అవకాశాలను అందించే దిశగా ఉపాధి మేళా ఒక ముందడుగు అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# వందే భారత్ తొలి స్లీపర్ రైలు వచ్చేస్తోంది!



భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్ చెప్పింది. లోడెడ్ సిమ్యులేషన్ ట్రయల్స్ కోసం కోచ్‌లను ఐసీఎఫ్ చెన్నైకి పంపినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ట్రయల్ తర్వాత రైళ్లు వివిధ నగరాల మధ్య రాకపోకలు సాగిస్తాయన్నారు. భారతదేశపు తొలి స్లీపర్ వందే భారత్ రైలు త్వరలో ట్రయల్ రన్ మొదలవనున్నది. అయితే, ట్రయల్ రన్ పూర్తయ్యేందుకు దాదాపు రెండునెలల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం తొలి రైలు ఏ మార్గంలో నడుస్తుందనే చర్చ సాగుతున్నది. దేశంలోని వివిధ రైల్వే జోన్ల నుంచి రైల్వేబోర్డుకు భారీగానే ప్రతిపాదనలు వచ్చినట్లు రైల్వేవర్గాలు పేర్కొన్నాయి. ప్రధానంగా బెంగళూరు, ఢిల్లీ, ముంబయి నుంచి ప్రారంభించేందుకు ఎక్కువగా అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం వందే భారత్ స్లీపర్ రైలు చార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని రైల్వేశాఖ మంత్రి ఇప్పటికే స్పష్టం చేశారు.

ప్రస్తుతం రైల్వేశాఖ పది వందే భారత్ స్లీపర్ రైళ్లను సిద్ధం చేస్తున్నది. ఇప్పటికే తొలి నమూనా రైలును సిద్ధం చేసింది. త్వరలో ట్రయల్ రన్ కోసం పట్టాలెక్కేందుకు సిద్ధమైంది. భారతీయ రైల్వే ఆధునీకరణలో ఇదో పెద్ద ముందడుగు కానున్నది. రైల్వేశాఖ 200 వందే స్లీపర్ రైళ్లను సిద్ధం చేసేందుకు ప్రణాళికలను రూపొందించింది. రాబోయే రోజుల్లో వివిధ నగరాల మధ్య నడపాలని యోచిస్తున్నది. ఇక వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హోటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి.

**గంటకు 160 కిలోమీటర్ల వేగంతో..**

ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. రైలులో ఆటోమేటెడ్ డోర్లు ఏర్పాటు చేశారు. టాయిలెట్‌లో ఎలాంటి బయటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది.


**ప్రతి కోచ్‌లో సీసీ కెమెరాలు**

ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. అయితే, వందే భారత్ తొలి రైలు ట్రయల్ రన్ మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో జరుగనున్నది తెలుస్తున్నది. రైల్వే డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (%=ఞూ%) పర్యవేక్షణలో ట్రయల్ జరుగనున్నది. రైలు స్థిరత్వం, వైబ్రేషన్, డైనమిక్ పనితీరును ట్రయల్స్‌లో అంచనా వేయనున్నారు.

## మూడు పెళ్లిళ్లు, రూ.1.25 కోట్లు.. 'లూటీ వధువు' అరెస్ట్

**జైపూర్:** ఒక మహిళ పలువురిని పెళ్లాడింది. ఆ తర్వాత వారి నుంచి విడిపోయి డబ్బులు డిమాండ్ చేసింది. ఇలా ఇప్పటి వరకు ముగ్గురిని వివాహం చేసుకున్నది. వారి నుంచి రూ.1.25 కోట్ల మేర లూటీ చేసింది. మూడో భర్త ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేశారు. 'లూటీ వధువు'గా పేర్కొన్న ఆ మహిళను అరెస్ట్ చేశారు. ఉత్తరాఖండ్‌కు చెందిన నిక్కి అలియాస్ సీమ 2013లో ఆగ్రాకు చెందిన వ్యాపారవేత్తను తొలిసారి పెళ్లాడింది. కొంత కాలం తర్వాత ఆ వ్యక్తి కుటుంబంపై కేసు పెట్టింది. కేసు రాజీలో భాగంగా రూ.75 లక్షలు అందుకున్నది. కాగా, 2017లో గురుగ్రామ్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను సీమా వివాహం చేసుకున్నది. అతడి నుంచి విడిపోయిన ఆమె సెటిల్‌మెంట్‌గా రూ.10 లక్షలు తీసుకున్నది. ఆ తర్వాత 2023లో జైపూర్‌కు చెందిన వ్యాపారవేత్తతో సీమా పెళ్లి జరిగింది. అయితే ఆ వెంటనే రూ.36 లక్షల విలువైన బంగారు నగలు, నగదుతో అతడి ఇంటి నుంచి పారిపోయింది. వరుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు సీమాను అరెస్ట్ చేశారు. మరోవైపు నిందితురాలు సీమాను 'లూటేరి దుల్హన్' (దోపిడీలకు పాల్పడుతున్న వధువు)గా జైపూర్ పోలీసులు అభివర్ణించారు. విడాకులు తీసుకున్న లేదా భార్యలను కోల్పోయిన ధనవంతులైన మగవారిని మ్యాట్రిమోనియల్ సైట్‌లలో వెతికి వారిని ఆమె టార్గెట్ చేస్తుందని తెలిపారు. పలు రాష్ట్రాల్లో ముగ్గురిని పెళ్లాడిన సీమా వారి నుంచి రూ.1.25 కోట్లు వసూలు చేసినట్లు దర్యాప్తులో తెలిసిందన్నారు.

## 11 రోజుల పాటు డిజిటల్ అరెస్ట్.. 30 లక్షలు మోసపోయిన మహిళ



**బెంగుళూరు:** బెంగుళూరుకు చెందిన 46 ఏళ్ల మహిళ.. డిజిటల్ అరెస్టుకు గురైంది. 11 రోజుల పాటు సైబర్‌నేరగాళ్లు ఆమెను వేధించి.. 30 లక్షలు కాజేశారు. బ్యాంకుల్లో ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు తీసి.. ఆ సొమ్మును సైబర్ మోసగాళ్లకు ఆమె ట్రాన్స్‌ఫర్ చేసింది. సీబీఐ, ముంబై పోలీసు శాఖ నుంచి ఫోన్ చేస్తున్నట్లు ఆ మహిళను సైబర్‌నేరగాళ్లు బెదిరించారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆ మహిళకు డిసెంబర్ 3వ తేదీన 10.45 నిమిషాలకు ఐవీఆర్ ఫోన్ కాల్ వచ్చింది. ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి, 9 బటన్ నొక్కాలన్నారు. లేదంటే నెంబర్‌ను డిస్‌కనెక్ట్ చేసి, బ్యాంక్ అకౌంట్లు సీజ్ చేస్తామని బెదిరించారు. ముంబైలో తీసుకున్న సిమ్ కార్డు నెంబర్‌తో వేధింపులు మెసేజ్‌లు చేశారని, ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యిందని, పంత్ నగర్ పోలీసు స్టేషన్‌కు కాల్‌ను ఫార్వర్డ్ చేస్తున్నట్లు ఫోన్‌లో ఆమెను బెదిరించారు. మరో వ్యక్తి తాను పంత్ నగర్ పోలీసు స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌ను అని చెప్పి ఫోన్‌లో విచారించారు. అయిదు గంటల్లో ముంబైకి రావాలని లేదంటే డిజిటల్ అరెస్టు చేస్తామన్నారు. ప్రయాణం చేయలేని పరిస్థితిలో ఉన్న ఆమె డిజిటల్ అరెస్టు అయ్యింది. ఆ తర్వాత ఆమెకు సీబీఐ ఏసీపీ ప్రదీప్ కుమార్ పేరుతో కాల్ వచ్చింది. మనీల్యాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు చేశారు. అయిదు గంటల పాటు ఆమెను విచారించారు. బ్యాంకులో దాచుకున్న డబ్బును ట్రాన్స్‌ఫర్ చేయాలని, సుప్రీంకోర్టు ఆడిటర్ వెరిఫై చేస్తాడని ఆ ఫోన్ కాల్‌లో తెలిపారు. భయంతో ఆ మహిళ తొలుత 99 వేలు పంపింది. ఆ తర్వాత డిసెంబర్ 4, 5, 7 తేదీల్లో 10 లక్షలు, 9 లక్షలు, 8.5 లక్షల ఎఫ్‌డీలను బ్రేక్ చేసి.. ఆ మొత్తాన్ని సైబర్ నేరగాళ్లకు ట్రాన్స్‌ఫర్ చేసింది. మనీల్యాండరింగ్‌తో లింకున్న నెంబర్లకు ఆమె పంపిన నెంబర్లకు సంబంధం ఉన్నట్లు నేరగాళ్లు బెదిరించారు. 20 లక్షల పెనాల్టీ కట్టాలని, లేదంటే అరెస్టు చేయాల్సి వస్తుందన్నారు. ఇంటిని అమ్మేసి అమౌంట్ కట్టాలని బెదిరించారు. డిసెంబర్ 13, 14 తేదీల్లో 90 వేలు ట్రాన్స్‌ఫర్ చేసిందామె. ఆ తర్వాత డిసెంబర్ 15వ తేదీన స్కైప్ ఐడీ డీయాక్టివేట్ అయ్యింది. ఆన్‌లైన్ స్కామ్‌ల గురించి తెలుసుకున్న ఆ మహిళ.. డిసెంబర్ 19వ తేదీన పోలీసుల్ని ఆశ్రయించింది. బెంగుళూరు పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు.

## షేక్ హసీనాను అప్పగించండి..




**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని ఇవాళ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖను రాసింది. 77 ఏళ్ల హసీనా.. గత ఆగస్టు 5వ తేదీ నుంచి ఇండియాలోనే నివసిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తడంతో.. హసీనా దేశం విడిచి వెళ్లారు. ఢాకాకు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్.. షేక్ హసీనాతో పాటు ఆమె మంత్రులకు, సలహాదారులకు, మాజీ మిలిటరీ అధికారులకు అరెస్టు వారెంట్ జారీ చేసింది. హసీనా ప్రభుత్వాధికారులు ఊచకోతకు పాల్పడినట్లు ఆ లేఖలో ఆరోపించారు. షేక్ హసీనాపై న్యాయవిచారణ చేపట్టేందుకు ఆమెను ఢాకాకు పంపాలని భారత్‌ను దౌత్యపరంగా అభ్యర్థించినట్లు తాత్కాలిక ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహిద్ హుస్సేన్ తెలిపారు. హసీనా అప్పగింతకు చెందిన లేఖను ఢాకాలో ఉన్న విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సమర్పించినట్లు హోం అడ్వైజర్ జహంగిర్ ఆలమ్ తెలిపారు.

## 47 రష్యా డ్రోన్లను కూల్చేశాం : ఉక్రెయిన్



**న్యూఢిల్లీ:** ఉక్రెయిన్ వైమానిక దళం కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా రష్యా ప్రయోగించిన 72 డ్రోన్లలో.. 47 డ్రోన్లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. టెలిగ్రామ్‌లో దీనిపై ఆ దేశ సైన్యం ప్రకటన చేసింది. తమ మిలిటరీ తొమ్మిది ప్రదేశాల్లో దాడుల్ని తిప్పికొట్టిందన్నారు. కీవ్ ప్రాంతంలో అనైక ప్రైవేటు ప్రదేశాలు, ఇండ్లు ధ్వంసమైనట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొన్నది. కెమిలిన్‌స్టికి ప్రాంతంలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. విద్యుత్తు లైన్ దెబ్బతిన్నట్లు స్థానికులు చెబుతున్నారు. 25 డ్రోన్లు లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయని ఉక్రెయిన్ తెలిపింది.

## యూపీలో భారీ ఎన్‌కౌంటర్..




**ఉత్తరప్రదేశ్ :** ఉత్తరప్రదేశ్‌లోని పిలిభీత్‌లో పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఖలిస్తానీ ఉగ్రవాదులు హతమయ్యారు. ఖలిస్తానీ కమాండోస్ దళానికి చెందిన వీరు పురానాపూర్ పరిధిలో ఉన్నట్లు పక్కా సమాచారం అందడంతో గాలింపు చర్యలు చేపట్టారు పోలీసులు. ఈ క్రమంలో ఇరుపక్షాల మధ్య జరిగిన కాల్పులు ఎన్‌కౌంటర్‌కు దారితీశాయి. సోమవారం తెల్లవారుజామున జరిగిన కాల్పుల్లో ఈ ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ పోలీస్ పోస్ట్‌పై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ఖలిస్తానీ ఉగ్రవాదులు యూపీ ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. ఖలిస్తానీ కమాండోస్ దళానికి చెందిన ఈ ముగ్గురు పిలిభీత్‌లో సంచరిస్తున్నట్లు పోలీసులకు తెలిసిన వెంటనే రంగంలోకి దిగారు. ఘటనాస్థలానికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా వారు ప్రతిఘటించారు. పంజాబ్, యూపీ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో పోలీసులు, ఉగ్రవాదులకు మధ్య భారీ కాల్పులు జరగడంతో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. కాల్పుల్లో గాయపడిన ఉగ్రవాదులను పోలీసులు వెంటనే ఆస్పత్రికి తరలించారు పోలీసులు. అక్కడ చికిత్స తీసుకుంటూ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసు అధికారులు చెబుతున్నారు. ఎన్‌కౌంటర్‌లో హతమైన ఉగ్రవాదులు గుర్విందర్ సింగ్, వీరేందర్ సింగ్ అలియాస్ రవి, జస్‌ప్రీత్ సింగ్ అలియాస్ ప్రతాప్ సింగ్‌గా పోలీసులు గుర్తించారు. గురుదాస్‌పూర్‌కు చెందిన వీరంతా.. పంజాబ్‌లోని పోలీస్ పోస్ట్‌లపై గ్రెనేడ్లు, బాంబులు విసిరిన ఘటనలో నిందితులని పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్ తర్వాత నిందితుల నుంచి రెండు ఏకే-47 రైఫిళ్లు, రెండు గ్లోక్ పిస్టల్స్, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

## వారానికి 4 రోజుల పని చాలు.. ఇన్ఫోసిస్ నారాయణ మూర్తితో విభేదించిన ఎంపీ

**న్యూఢిల్లీ:** దేశ ప్రగతి కోసం యువత వారానికి 70 గంటలు పనిచేయాలని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం తోసిపుచ్చారు. దేశం పురోగతి చెందాలంటే ఎక్కువ గంటలు పనిచేయాలనడం అర్థరహితమని, దీనికి బదులుగా సమర్థతపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇందువల్ల వ్యక్తిగత శ్రేయస్సు, దేశ వృద్ధి సాధ్యమవుతాయని అన్నారు. ఎక్కువ పని గంటల విధానాన్ని గత కొంతకాలంగా నారాయణమూర్తి సమర్థిస్తున్నారు. 6 రోజుల పని దినాలను 5 రోజులకు తగ్గించడంపై ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశాభివృద్ధికి త్యాగాలు, కఠోర పరిశ్రమ అవసరమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారానికి 100 గంటలు పనిచేస్తారని, దేశ ప్రజలు అలాంటి అంకితభావంతో పనిచేస్తే అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరుతుందని చెప్పారు. నారాయణ మూర్తి వాదనతో కార్తి చిదంబరం విభేదిస్తూ సోషల్ మీడియా "ఎక్స్"లో ట్వీట్ చేశారు. నాసిరకం మౌలిక సదుపాలతో రోజువారీ జీవితం ఒక పోరాటంలో సాగుతున్నప్పుడు సుదీర్ఘంగా పనిచేయడమనేది అర్థరహితమని, దానికి బదులుగా సమర్థతపై దృష్టిపెట్టాలని సూచించారు. వర్కర్ల వ్యక్తిగత శ్రేయసు కోసం వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ఉండటం ముఖ్యమని అన్నారు. ఇందుకోసం వారానికి నాలుగు రోజుల పని విధానానికి మనం మారాలని, సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల వరకూ పని వాధానం ఉండాలని సూచించారు. వర్క్‌లైఫ్ బ్యాలెన్స్‌పై నారాయణమూర్తి వాదనను కాంగ్రెస్ పార్టీ నేత గౌరవ్ గొగోయ్ సైతం ఇటీవల విమర్శించారు. జీవితం అంటే పని ఒక్కటే కాదని, కుటుంబ పోషణ, వ్యక్తిగత సంబంధాలు కూడా ఉంటాయన్నారు. పిల్లల బాగోగులు చూడటం, వారికి తిండిపెట్టడం, చదువునేర్పడం, కుటుంబంలోని పెద్దల క్షేమం చూసుకోవడం, ఆపదల్లో ఉన్న మిత్రులను ఆదుకోవడం వంటివన్నీ జీవితంలో భాగమేనని అన్నారు.

# రేవంత్ మెగా హీరో

-మొదటిపేజీ తరువాయి

పదకొండు గంటలు జైలులో ఉండి వస్తేనే ఇంతటి సానుభూతి కనిపిస్తే, ఇక ప్రాణం పోయిన కుటుంబానికి కనీసం ఓదార్పు లేకపోవడం సిగ్గు చేటు కాదా? అన్న ప్రశ్నకు టాలీవుడ్ లో ఎవరైనా సమాధానం ఇస్తారా? అంటే అదీ లేదు.సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తతడంతోనే అల్లు అరవింద్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాలుడిని పరామర్శించారు. నిజానికి హీరో యిజం అంటే ఏంది? జనం వెంట నడవాలి. అంతే కాని జనాన్ని తొక్కుకుంటూ పరుగులు పెట్టడం కాదు. ఒక్క పుష్ప సినిమా బెనిఫిట్ షోతో జరిగిన మరణం ఇంతటితో ఆగిపోదు. డబ్బుల కోసం భవిష్యత్ లో కూడా ప్రీ రిలీజ్ ఫంక్షన్ల పేరుతో ఫ్యాన్స్ ను ఎక్కడినుంచో రప్పించి ఒక ఐదు నిమిషాలు మాట్లాడి ముద్దులు గాల్లో పెట్టేసి వెళ్లిపోతారు. కానీ దూర ప్రాంతం నుంచి బస్సుల్లో, లారీల్లో, వాహనాల్లో వచ్చి అనేక మంది ప్రమాదాల బారిన పడి మరణించినా వారికి పట్టదు. వారికి బాక్సాఫీస్ వద్ద కరెన్సీ నోట్లు కలెక్షన్ల రూపంలో కనిపించాలే తప్ప, ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా ఎవరు పట్టించుకోరు. ఒక స్టేట్ మెంట్ తో దులిపేసుకుపోవడం సినిమా ఇండ్రస్ట్రీలో సర్వసాధారణమయింది.అందుకే రేవంత్ రెడ్డి అందులో ఏం తప్పులేదు. ఆయన నిజంగా మానవత్వంతో ఒక నేతగా జనం ముందు నిజమైన హీరోగా నిలిచాడనే చెప్పాలి. ఎందుకంటే టాలీవుడ్ తో పెట్టుకోవడం అంటే కొరివితో తల గోక్కోవడం అని ప్రతి రాజకీయ నాయకుడికి తెలుసు. కానీ రేవంత్ రెడ్డికి తన రాజకీయ భవిష్యత్ ను పక్కన పెట్టి ఆయన తీసుకున్న నిర్ణయం శభాష్ అని చెప్పాలి. సరిపోదు. ఆ గట్స్ కేవలం పాలిటిక్స్ లో కొందరికే ఉంటుంది. అటువంటి గుండె ధైర్యం ఉన్న నేతల్లో రేవంత్ ఒకరిగా నిలిచిపోతాడు. వెండితెర మీద చూసి ఎగిరి గంతేసే ఫ్యాన్స్ సంగతి పక్కన పెడితే సామాన్యుల నుంచి ఉన్నత వర్గాల వరకూ అంతా రేవంత్ రెడ్డి వెంటే ఉంటారు. అందుకే ఇక బెన్ ఫిట్ షో ఉండవు.. ధరల పెంచము అన్న రేవంత్ నిర్ణయానికి యావత్ రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు ఫిదా అవుతున్నారు. శభాష్ రేవంత్.

మరో వైపు అల్లు అర్జున్ ఇంటి దగ్గర టెన్షన్ వాతావరణం నెలకుంది. ఆయన నివాసం ముందు ఓయూ జేఏసీ నిరసనకు దిగింది. ఇంట్లోకి వెళ్లి పూలకుండీలు పగలగొట్టారు నిరసనకారులు. కాంపౌండ్ వాల్ ఎక్కి అల్లు అర్జున్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణమంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. జేఏసీ నేతలను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ క్రమంలో కాంపౌండ్ వాల్ ఎక్కి అల్లు అర్జున్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు స్టూడెంట్స్. పుష్ప2 ప్రిమియర్ రోజు జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన రేవతి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ సెక్యూరిటీ, నిరసనకారుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకుంది. ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని.. నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఆందోళనలతో అల్లు అర్జున్ ఇంటి దగ్గర భద్రత పెంచారు పోలీసులు.సంధ్య థియేటర్ ఘటనపై మాటల యుద్ధం కొనసాగుతుండగా.. ఫ్యాన్స్‌కు కీలక సూచనలు చేశారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. ఫ్యాన్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఎవరినీ కించపరిచేలా పోస్టులు పెట్టకూడదని సూచించారు. కొన్ని రోజులుగా ఫ్యాన్స్ ముసుగులో ఫేక్ ప్రొఫైల్స్‌తో పోస్టులు పెడుతున్నారని.. అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. నెగెటివ్ పోస్టులు పెట్టేవారికి దూరంగా ఉండాలని ఫ్యాన్స్‌కు సూచించారు అల్లు అర్జున్.

# దిశా, దశ లేకుండా కమలం,...



**హైదరాబాద్ :** శాసన సభ సమావేశాలు వాడి వేడిగా ముగిసాయి.. ఒకవైపు ప్రజాపాలనతో ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతుంది. రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పక్క ప్రణాళికలతో పాచికలు కదుపుతోంది. మరోవైపు అందుకు భిన్నంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల వ్యవహారం కనిపిస్తోంది. ఒకరు తానా అంటే మరొకరు తందాన అన్నట్టుగా అసెంబ్లీ సమావేశాల్లో ఆ రెండు పార్టీలు చేసిన వ్యవహారాన్ని టీవీ సిరియల్‌ల్లా చూస్తూ ప్రజలు నవ్వుకుంటున్న పరిస్థితి. తెలంగాణ పార్టీ అధ్యక్షుడిని ఎంపిక చేయడానికి మల్లగుల్లాలు పడుతుంది బీజేపీ అధిష్టానం. సమర్థుడైన నేత కోసం ఢిల్లీ పెద్దలు అన్వేషిస్తుంటే.. ఆ పార్టీకి ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు ఎవరి దారి వారిదన్నట్లు వ్యవహరిస్తూ.. బీఆర్ఎస్ తోకలని ముద్ర వేయించుకుంటున్నారు.ఆ క్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎంపిక అంశం రోజుకొక మలుపు తిరుగుతోంది. నిన్నటి దాక బీసీకి ఇస్తారా..? రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తారా.? ఏ సామాజిక వర్గానికి ఇస్తారు అనేది సస్పెన్స్ గా ఉండేది. కానీ ఆ పార్టీ ఎమ్మెల్యేలు చెబుతున్న లెక్కల ప్రకారం చూస్తుంటే .. అధిష్టానం లైన్ దాటకుండా మత ప్రాతిపదికన ఉన్న నేతలనే అధ్యక్ష పదవి కోసం ఎంపిక చేస్తారన్న చర్చ మొదలైంది. ఎందుకంటే ఉన్న 8 మంది ఎమ్మెల్యేలలో అధ్యక్ష ఎంపికపై కేవలం కొంత మంది ఎమ్మెల్యేల అభిప్రాయం మాత్రమే తీసుకున్నారంట. అందులో ప్రధానంగా పైడి రాకేష్ రెడ్డి, రాజసింగ్‌లకు మాత్రమే అధిష్టానం అధ్యక్ష పదవి ఆఫర్ ఇచ్చిందంట. కీలకమైన పార్టీ అధ్యక్ష పదవిపై మిగతా ఎమ్మెల్యేల అభిప్రాయాలు తీసుకోకపోడం పార్టీలో హాట్ హాట్ టాపిక్‌గా మారింది.అధిష్టానం కేవలం పైడీ రాకేష్ రెడ్డి, రాజాసింగ్ ల అభిప్రాయాలు మాత్రమే వారికి పదవి ప్రతిపాదన పెట్టిన సందర్భంగా పార్టీ పెద్దలకి, వారికి మధ్య చర్చ జరిగిందంటున్నారు. పైడి రాకేష్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవి అధిష్టానం ఆఫర్ చేస్తే.. ఆయన నిరాకరించారంట. అధ్యక్ష పదవి ఇస్తానంటే కేవలం మూడు జిల్లాలకే ఇన్చార్జిగా బాధ్యతలు ఇవ్వాలని అడిగారంట. అదే ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశంగా మారింది. పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్న తరుణంలో అధ్యక్షులు ఎవరో తేలిపోయిందని, సంక్రాంతి తరువాత కొత్త అధ్యక్షుడు రాబోతున్నారని .. రాష్ట్రంలో పార్టీ చాలా బలహీనంగా ఉందని.. పార్టీ బలోపేతం కావల్సిన అవసరం ఉందని.. అందులో భాగంగానే ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ మూడు జిల్లాలకు ఇన్చార్జ్‌గా ఇవ్వమని అధిష్టానాన్ని అడిగానని పైడి రాకేష్‌రెడ్డి అంటున్నారంట.అధిష్టానానికి పైడి రాకేష్‌రెడ్డి చేసిన ప్రతిపాదన తెలియడంతో పార్టీ వర్గాలు ఆయనపై గుర్రుగా ఉన్నాయి. అంతేకాదు అధ్యక్ష పీఠం ఎక్కేవారు మత మీటర్ లేకుండా కిలో మీటర్ కూడా నడవలేని నేతల కోసమే అధిష్టానం వేతుకుందా? అనే డైలమాలో పార్టీ శ్రేణులు ఉన్నాయి. అయితే మరోవైపు పైడి రాకేష్ రెడ్డి ఏంటి, అధిష్టానం ఆయనకు అధ్యక్ష పదవి ఆఫర్ చేయడమేంటి?..ఆయన వద్దనడమెంటి? ఎవరి పాటికి వారు అధ్యక్ష పదవి, పార్టీ బలహీనతల గురించి ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతుందటంపై రాష్ట్ర నాయకత్వం గుర్రుగా ఉందంట. ఏదేమనా నిజంగా అధిష్టానం ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకే ప్రెసిడెంట్ పోస్టు ఆఫర్ ఇచ్చి ఉంటే.. రాకేష్‌రెడ్డి వద్దనడంతో.. రాజాసింగ్ కొత్త అధ్యక్షుడవుతారా? అన్నది పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది.మొత్తం ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు అటూ అసెంబ్లీలో, ఇటూ మీడియా ముందు ఎవరు, ఎప్పుడు, ఏం మాట్లాడుతున్నారో తెలియక ? ఇటు సొంత పార్టీతో పాటు, అటూ అధికార, విపక్ష పార్టీల్లో నవ్వుల పాలు అవుతున్నారనే టాక్ బలంగా వినిపిస్తుంది. మరి తెలంగాణలో అధికారంపై బోల్డు ఆశలు పెట్టుకున్న ఢిల్లీ కమలనాథులు ఇక్కడ నేతలను ఎప్పటికి? ఎలా? గాడిలో పెడతారో చూడాలి

# గజానికి 81 వేలు,...



**హైదరాబాద్ :** నగరంలో మెట్రో రైలు నిర్మాణానికి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే.. మెట్రో మార్గాలను నిర్ణయించగా, అక్కడ సేకరించనున్న ఆస్తులకు సంబంధించిన ఆస్తులకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో మార్గంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకోనున్న ఆస్తులకు చెల్లించాల్సిన పరిహారంపై హైదరాబాద్ కలెక్టర్ నిర్ణయం ప్రకటించారు. దీంతో.. మెట్రో మార్గంలో నిర్మాణాలకు మరో ముందడుగు పడినట్లు అయ్యింది.ఓల్డ్ సిటీలో మెట్రో మార్గంలో రోడ్డు విస్తరణకు సంబంధించిన భూసేకరణ వేగవంతం అయిందని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్, హెచ్ ఏ ఎం ఎల్ అధికారులు ప్రభావిత ఆస్తుల యజమానులతో పలు దఫాలుగా సంప్రదింపులు జరిపారని తెలిపారు. తదనుగుణంగా.. సేకరించే ఆస్తుల నష్టపరిహారం చదరపు గజానికి రూ.81,000/- గా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నిర్ణయించారని ఎన్వీఎఎస్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు.. ఆస్తులకు చెల్లింపులు చేయనున్నట్లు వెల్లడించారు.ఫేజ్-2లో భాగంగా.. కారిడార్ ఎఎ- ఎమ్ జీబీఎస్ నుంచి చంద్రాయణ్ గుట్ట వరకు 800 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని తెలిపిన అధికారులు.. వాటిని సేకరించేందుకు ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. సంబంధిత ఆస్తుల యజమానులతో చర్చలు జరిపి ఒక చదరపు గజానికి రు.81,000/- మేర చెల్లింపులు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే.. చాలా మంది ఈ ఒప్పందానికి అంగీకరించారని తెలిపిన అధికారులు.. వారంతా మెట్రో భవన్, రసూల్ పురా, బేగంపేట్ లోని కార్యాలయాలకు వెళ్లి అంగీకార పత్రాలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. యజమానుల అంగీకారం తర్వాత పదిరోజుల్లోనే నష్టపరిహారాన్ని చెక్కు రూపంలో అందిస్తామని తెలిపారు.మిగిలిన ఆస్తుల యజమానులు కూడా వీలైనంత త్వరలో తమ అంగీకార పత్రాలను ఊంఓఒ కార్యాలయానికి అందజేస్తే వారికి కూడా నష్టపరిహారాన్ని చెక్కుల ద్వారా చెల్లిస్తామని ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో మెట్రో విస్తరణ పనులు వేగవంతంగా చేపట్టాలని ధృడ నిశ్చయంతో ఉన్నారని అందుకు అనుగుణంగా పాత నగరంలో భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నామని తెలిపారు.మెట్రో ప్రయాణికుల కోసం ప్రత్యేక ధరలతో ఫస్ట్ అండ్ లాస్ట్ మైల్ కనెక్టివిటీని అందించడానికి ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్‌తో.. రాపిడో ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుంది. సుస్థిరమైన, సమర్థవంతమైన ప్రజా రవాణా లక్ష్యంగా తాము చేస్తున్న ప్రయత్నాలలో ఇదొక ముఖ్యమైన చొరవ అని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. ప్రయాణీకులను తమ గమ్యాలకు చేర్చే రాపిడో లాంటి వాహన సేవలు మహిళలకు కూడా తగు ప్రాధాన్యత కల్పించి, వారిని కూడా పైలట్ లుగా భాగస్వామ్యులయ్యేలా కృషి చేయాలని సూచించారు. దీని వల్ల మహిళలలో భద్రత భావం పెరుగుతుందని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

## 30న తెలంగాణ కేబినెట్ భేటీ



**హైదరాబాద్ :** ఈ నెల 30వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై, భూమి లేని నిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

## రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధం

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో ఇవాళ(సోమవారం)ఏబీఎన్‌తో కిషన్‌రెడ్డి మాట్లాడారు.ఈ ఘటనలో పోలీసుల వైఫల్యమే ఉందని అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధమని నిలదీశారు. ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సాధించింది ఏం లేదని అన్నారు. రెండు పార్టీలు ప్రజలను నమ్మించి మోసం చేశాయని విమర్శలు చేశారు. ఈ ఏడాదిలో బీజేపీ చాలా సవాళ్లను ఎదుర్కొందని అన్నారు. వచ్చే ఏడాదిలో ప్రజల మనోభిష్టం మేరకు పనిచేస్తామని తెలిపారు. తమ ముందు ఇంకా అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని ఎవరు అనరని.. బీజేపీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీను ఓడించడమని తెలిపారు. కాంగ్రెస్‌కు తాము ఎప్పుడు వ్యతిరేకమేనని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేస్తున్నామంటూ బీజేపీపై ఎవరు మాట్లాడిన తెలివి తక్కువ తనమే అవుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## సంధ్య ఘటనను రాజకీయం చేయడం సరికాదు




-మొదటిపేజీ తరువాయి

సినీ పరిశ్రమ విషయంలో సానుకూల దృక్పథంతో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనపై ప్రతినిత్యం ఆరా తీస్తున్నారన్నారు. శ్రీతేజ్ కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లుగా కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి తెలిపారు.

“సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనను ప్రభుత్వం నిశితంగా పరిశీలించింది. ఈ విషయాన్ని రాజకీయం చేయడం మానుకోవాలి. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేయడం, దూషించడం సరికాదు. ఇళ్లపై దాడులకు పాల్పడితే చర్యలు తప్పవు. సినీ పరిశ్రమను అన్ని రకాలుగా ప్రోత్సాహాన్ని అందించి ముందుకు తీసుకెళ్తాము. బండి సంజయ్, కిషన్ రెడ్డి, కేటీఆర్?లు ఈ అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారు. రేవతి కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని పూడ్చలేము. బాలుడు శ్రీ తేజ త్వరగా కోలుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రార్థించాలి. శ్రీ తేజ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది.. కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది”

## గాంధీ భవన్‌కు అల్లు అర్జున్ మామ

-మొదటిపేజీ తరువాయి

వాస్తవాలు తెలియలాని సీఎం అసెంబ్లీలో మాట్లాడారు : మరోవైపు సంధ్య థియేటర్ ఘటనపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్న దానిపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను బీజేపీ జాతీయ నేతల నుంచి రాష్ట్ర నేతల వరకు ప్రొలాంగ్ చేస్తున్నారని కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. యూపీలో స్వామీజీ ప్రోగ్రాం సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 100మంది చనిపోయారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఫిల్మ్ ఇండస్ట్రీ అభివృద్ధి చెందిందని తెలిపారు. ఫిల్మ్ ఇండస్ట్రీకి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని వాస్తవాలు ప్రజలకు తెలియాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారని పేర్కొన్నారు. అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన వారిని పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. బండి సంజయ్, పురందేశ్వరి, అశ్విని వైష్ణవ్, లక్ష్మణ్ పీఎం రిలీఫ్ ఫండ్స్ నుంచి రూ.కోటి బాధిత కుటుంబానికి ఎందుకు ఇప్పించలేదని నిలదీశారు.

## మరో శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం.. ఏంటంటే..

**వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు**

**భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ**

**హనుమకొండ :** నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు ఇవాళ(సోమవారం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్నట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కువగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు.

**ప్రేమ ,ఆప్యాయతలతో ముందుకు పోవాలి...**

సిద్దిపేట జిల్లా : మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ(సోమవారం) పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## సంపాదకీయం

# జల కాలుష్యం ప్రాణాంతకం

నగరాల్లో సురక్షిత మంచినీటి సరఫరా ఒక సవాలుగా మారింది. వాడుకగా వచ్చే వ్యర్థ జలాల ప్రక్షాళన సరిగ్గా జరగకపోవడంతో ఆ జలాలన్నీ మంచి నీటి వనరుల్లో నదుల్లో కలిసి కలుషితం చేస్తున్నాయి. ఉదాహరణకు హైదరాబాద్ నగరంలో కలుషిత నీటి సమస్యకు భయపడి దూరాన ఉన్న గోదావరి నదినుంచి పైపులైన్ల ద్వారా నీటిసరఫరాకు 'భగీరథ' ప్రయత్నం చేస్తున్నారు. ఇంకా వేసవి రాకముందే హైదరాబాద్ నగరంలో మల్కాజిగిరి, ఆనంద్ బాగ్ వంటి ప్రాంతాల్లో నీటి ఎద్దడి ప్రారంభం కావడం గమనార్హం. నీటి సరఫరా జరిగే ప్రాంతాల్లో కలుషిత జలాల సమస్య పీడిస్తోంది. పైపుల లీకేజీతో మంచినీరు కూడా కలుషితమై విషతుల్యమవుతోంది. చెన్నైలోని సబర్బన్ ప్రాంతం పల్లవరంలో ఇటీవల తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసి మంచినీటి వ్యవస్థ దెబ్బతింది. పైపుల ద్వారా వచ్చే కలుషిత నీరు ముగ్గురి ప్రాణాలను బలిగొనడం, మరో 34 మంది ఆస్పత్రిపాలు కావడం అత్యంత శోచనీయం. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ద్వారానే పైపుల ద్వారా ఈ ప్రాంతానికి మంచినీటి సరఫరా జరుగుతోంది. అయితే ఆ ప్రాంత ప్రజలు శుచి, శుభ్రతను పాటించకపోవడం వల్లనే ఇలా జరిగిందని తమిళనాడు రాష్ట్ర మంత్రి ఒకరు ఆరోపించడం బాధ్యతా రాహిత్యమే. దేశంలోని పట్టణాల్లో కలుషిత జలాలు సరఫరా అవుతుండటం తీవ్ర సమస్యగా ఉంటోంది. ఈకోలి బ్యాక్టీరియా అత్యధిక శాతం నిండి ఉన్న నీటిని తాగడం వల్లనే భారీ ఎత్తున ప్రజలు అస్వస్థులైన సంఘటనలు గత ఆరు నెలల్లో బెంగళూరు, కొచి, నొయిడా, విజయనగరం, నగరాల్లో సంభవించాయి. రెండేళ్ల క్రితం హైదరాబాద్ నగరంలో కొన్ని ప్రాంతాల్లోని నీటిలో ఈకోలి బ్యాక్టీరియా విస్తరించి ఉన్నట్టు పరీక్షల్లో తేలిన సంగతి తెలిసిందే. బతుకుతెరువు కోసం నగరాలకు వలసవచ్చే వేలాది మందికి కనీసం తాగడానికి మంచినీళ్లు, వాడుక నీరు పోడానికి డ్రైనేజీ సౌకర్యం వంటి కనీస సదుపాయాలు సమకూర్చలేని దుస్థితిలో నగరాలు ఉంటున్నాయి. ఉష్ణమండల దేశమైన భారత్ వంటి దేశాల్లో సురక్షిత తాగు నీటిని ప్రజలకు అందించడం ప్రభుత్వాలకు సవాలుగా మారింది. జలశక్తి మంత్రిత్వశాఖ డేటా ప్రకారం దేశంలోని 25 రాష్ట్రాల్లోని 230 జిల్లాల్లో భూగర్భ జలాల్లో ఆర్సెనిక్, అలాగే 27 రాష్ట్రాల్లోని 469 జిల్లాల్లో ఫ్లోరైడ్ వంటి హానికరమైన మూలకాలు బయటపడ్డాయి. ప్రపంచ వ్యాప్తంగా 1.7 బిలియన్ మంది మలమూత్రాలమయమైన నీటినే తాగునీటిగా వాడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2022లో వెల్లడించింది. ఫలితంగా డయేరియా వంటి వ్యాధులు ప్రబలి ప్రపంచం మొత్తం మీద ఏటా మిలియన్ మంది ప్రాణాలు కోల్పోతున్నారు. సురక్షితమైన నీటిని, పారిశుద్ధ సౌకర్యాలను పొందడం మానవ హక్కుగా 2010లో ఐక్యరాజ్యసమితి గుర్తించింది. మరో ముఖ్యమైన సమస్య భూగర్భ జలాలు రసాయనాల కలుషితం కావడంకూడా ఎవరూ పట్టించుకోవడం లేదు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ సమస్యను గుర్తించారు. తమిళనాడు పదేళ్ల విజన్‌లో తమిళనాడు అభివృద్ధికి చేపట్టనున్న ఏడు ప్రాధాన్య అంశాలను వివరించారు. అందులో మంచినీటి సమస్య కూడా ప్రస్తావించారు. తాగునీటి సరఫరా తలసరి వాటా 9 లక్షల లీటర్ల నుంచి 10 లక్షల లీటర్ల వరకు పెంచుతామని హామీ ఇచ్చారు. నీటి వృథాను 50% నుంచి 15 శాతానికి తగ్గిస్తామన్నారు. వాడుక నీటిని రీసైకిల్ చేసి మళ్లీ వినియోగించగలిగేలా చేస్తామన్నారు. ఆ నీటిసరఫరా 5% నుంచి 20 శాతానికి పెంచుతామన్నారు. ఇప్పుడు సురక్షిత మంచినీటిని సరఫరా చేయడమే ఆయనకొక సవాలుగా మారింది. ఒడిశాలో 20172022 మధ్య కాలంలో 42 లక్షల మంది కలుషిత నీటితో డయేరియా, టైఫాయిడ్‌ల బారిన పడ్డారు. అంటే ఒడిశా రాష్ట్ర జనాభాలోని పదోవంతు మంది కలుషిత నీటి వల్లనే తీవ్రవ్యాధుల బారినపడవలసి వచ్చింది. ఆ రాష్ట్రంలోని ఐదు మున్సిపల్ కార్పొరేషన్లలో స్టార్మ్ వాటర్ డ్రైనేజీ, సూయెజ్ మేనేజ్‌మెంట్ పరిశీలించగా కనీసం 42.23 లక్షల మంది ఎక్యూట్ డయేరియా డీసెంట్రీ (ఎడిడి)కి, మరో 4.62 లక్షల మంది టైఫాయిడ్‌కు గురయ్యారని ప్రజారోగ్యశాఖ తాజాగా సమర్పించిన నివేదికలో వెల్లడైంది. ఐదు జిల్లాల్లో ఆరుగురు మృతి చెందారు. రాష్ట్రాల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు లోకి తెచ్చిన జల్‌జీవన్ మిషన్ పథకం దేశం మొత్తం మీద 15.32 కోట్ల గ్రామీణ కుటుంబాలకు వర్తింపచేయాలన్న లక్ష్యం పెట్టుకున్నారు. ఈ పథకంలో మొత్తం లబ్ధిదారుల్లో 79% మందికి పైపుల ద్వారా ఇంటికే మంచినీళ్లు అందిస్తారు. ఇందులో ఒడిశా వాటా 75 శాతం. పథకం లక్ష్యం ఉత్తమంగా ఉన్నా దానిని సరిగ్గా నిర్వహించలేకపోవడమే అసలు సమస్య. అర్బన్, రూరల్ ఏరియాల్లో మురుగు నీటి పారుదల సౌకర్యం లోపించడం. వ్యర్థ జలాల ప్రక్షాళన సరిగ్గా జరగక పోవడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో పాటు పరిశ్రమల కాలుష్యాలు నీటివనరులు, నదుల్లోకి వచ్చి కలుస్తున్నాయి. భారమైన లోహాల మూలకాలున్న ప్రమాదకరమైన నీటితోనే కూరగాయలను పండించడం కూడా వ్యాధులకు దారి తీస్తోంది. దీనికి ఉదాహరణగా హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో మూసీ కలుషిత జలాలతో కూరగాయల సాగు జరుగుతోందని అధ్యయనాలు వెల్లడించాయి.

# వినియోగదారుల హక్కులకు రక్షణేది?

వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం.. వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల యొక్క హక్కు అని అర్థం. భారత దేశంలో 1986లో వినియోగ దారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగ దారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు... అవసరాలు తీర్చడమే కాకుం డా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు...అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు..వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు... వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు.. వినియోగ దారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోస పోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసు కుంటున్నాయి. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగి పోతున్నది.



దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకు నేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయస్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30 రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగ దారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠ వయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వ విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి.

# సమజీవనంతోనే జీవవైవిధ్యం

భూమిపై జీవాల మధ్య భేదాన్నే 'జీవవైవిధ్యం' అంటాం. సృష్టిలో గల జీవరాశులలో ఏ ఒక్కటి అధికం కాదు, ఏదీ తక్కువ కాదు. అన్ని సమానమే. అన్ని ఒకదాని మీద ఒకటి ఆధారపడి జీవనం సాగిస్తుంటాయి. మనిషి తన ప్రతి అవస రానికి ప్రకృతి మీద ఆధారపడ తాడు. ప్రకృతి లేనిదే మనిషి జీవితం లేదు. ఇది గమనించిన భారతీయ ఋషులు జీవవైవిధ్య చక్రం సక్రమంగా సాగేలా, మనిషి వాటిలో కల్పించుకునే వీలు లేకుండా మానవ ధర్మాలను వివరించారు. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవంను డిసెంబర్ 24న జరుపు కుంటారు. నేడు భూమిపై ఉన్న అనేక మిలియన్ల వివిధ జాతుల జీవ వైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం. మన జీవన శైలితో పర్యావరణం కాలుష్యం చెందడంతో భూగోళం వేడెక్కిపోతుంది. దీంతో జీవ వైవిధ్యం దెబ్బతింటోంది. వివిధ కారణాల వల్ల ఎన్నో జీవ జాతులు అంతరించి పోతున్నాయి. ప్రపంచంలోని 12 మహా జీవ వైవిధ్య ప్రాంతాలలో భారత దేశం ఒకటి. సుమారు 45 వేల వృక్ష జాతులు, దాదాపు 77 వేల జంతు జాతులు ఈ దేశంలో గతంలో ఉండేవి. కారణాంతరాల వల్ల అనేక జీవాలు కనుమరుగు అవుతు న్నాయి. నేడు జీవ సంపదలో 10 శాతానికిపైగా ప్రమాదంలో ఉంది. వాటిలో చాలా జాతులు అంతరించి పోయే దశలో ఉన్నాయి. గత కొన్ని దశాబ్దాలలో 50 శాతానికి పైగా అరణ్యాలు, 70 శాతానికి పైగా నీటి వనరులు మృగ్యమై పోయాయి. విస్తారంగా ఉన్న పచ్చిక బయళ్ళను స్వార్థ ప్రయోజనాల కోసం రూపు మాపడం జరిగింది. అరణ్యాలలోని వన్యప్రాణుల్ని వేటాడి మరీ అంత మొందించడం నిత్య కృత్యం అవుతున్నది. వ్యవసాయంలో రసాయనిక ఎరువులకు, కీటక నాశనులకు ప్రాధాన్యత పెరిగింది. మందుల కంపెనీల లాభాపేక్ష వాటిని అధికంగా, విచక్షణా రహితంగా వాడేలా చేస్తున్నది. దీంతో నేలను, దానిపై నివసించే విలువైన జీవ సంపదను కోల్పోవాల్సి వస్తున్నది. అత్యధిక కీటక నాశనులను ఉత్ప త్తి చేసే దేశంగా భారత్ విరాజిల్లు తోంది. ఇటువంటి అవాంఛనీయ చర్యల వల్ల దారుణంగా నష్ట పోతున్నాం. అంతే కాదు ఎన్నో జీవ జాతులు కాల క్రమంలో అంతరించి పోయాయి. భారత దేశంలో ఆదివాసులు (గిరిజనులు, కొండజాతి ప్రజలు) అధికంగా ఉన్నచోట జీవ వైవిధ్యం ఎక్కువగాను, పదిలంగానూ ఉంది. మన దేశంలో 53 మిలియన్ల కంటే ఎక్కువ మందే ఆదివాసులు నివసి స్తున్నారని సర్వేలు చెబు తున్నాయి. వారిలో దాదాపు 53 తెగలున్నాయి. మేఘాలయ, నాగా లాండ్, మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్‌లో 80 శాతాని కంటే ఎక్కువ మంది గిరిజనులు ఉన్నారు. అక్కడే జన్యు వైవిధ్యం కూడా ఎక్కువగా ఉంది. ఎన్నో పంటలలో వైవిధ్యాలు, రకాలు, ఆదివాసులు నివాసాలున్న ప్రాంతాలలోనే




అధికం. ఇటీవల జన్యుమార్పిడి కూడా జీవ వైవిధ్యాన్ని దెబ్బ తీస్తోంది. వీటిని రూపొందించే, ప్రవేశపెట్టే విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రక్షణ సంబంధమైన నియంత్రణలను పాటించాలి. జన్యు మార్పిడి వల్ల వచ్చే ప్రభావాలు స్వల్ప కాలంలో, దీర్ఘకాలంలో ఎలా ఉంటాయో పూర్తి అధ్యయనం చేయకుండా వీటిని ఏ జీవ జాతుల్లోనూ ప్రవేశ పెట్ట కూడదు. తొందర పడితే ప్రస్తుతం మనుగడ లోని జీవజాతికే ప్రమాదం వాటిల్లు తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ సృష్టిలో అన్నిటిలో ఏకత్వం ఎంత ఉందో, భౌతికంగా, మానసికంగా భిన్నత్వం కూడా అంతే ఉంది. వైవిధ్యమే సృష్టి లక్షణం అంటారు స్వామి వివేకానంద. వ్యవసాయ పద్ధతులే కావచ్చు, జీవన విధానమే కావచ్చు, ఆహారపు అలవాట్లే కావచ్చు, అన్ని సృష్టి చక్రానికి లోబడే ఉంటాయి. చెరువులో ఉండే కీటకాలను తిని కప్ప జీవిస్తుంది. కప్పను తిని పాము జీవిస్తుంది, పామును గద్ద తింటుంది, గద్ద మరణించాక దాన్ని క్రిములు తిని భూమిలో కలిపే స్తాయి. అది మొక్కలకు ఎరువుగా మారుతుంది. ఇదంతా ఒక గొలుసు కట్టు విధానం, ఒక నిరంతర ఆవృత వృత్తం. వీటిలో ఏ ఒక్క ప్రాణి అంతరించినా మిగితా అన్నిటి మీద ప్రత్యక్షంగా తీవ్ర ప్రభావం ఉంటుంది, మిగతా ప్రాణుల మీద పరోక్షంగా ముప్పు ఉంటుంది. ఇలా జగత్తులో అనేక వృత్తాలు ఉంటాయి. వాటిలో మనిషి ఏ మాత్రం జోక్యం చేసుకున్నా అది వినాశనానికి దారి తీస్తుంది, ఏ ఒక్క జీవి అంతరించినా, మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. అనారోగ్యాలకు చికిత్స, వైద్యం చేయడానికి జీవవైవిధ్యం చాలా ముఖ్యం. అనేక మొక్కలు, జంతు వులు, శిలీంధ్రాలను మందుల తయారీకి వాడడం చూస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఏటా వేలాది జాతుల జీవరాశులు అంతరించి పోతున్నాయి. వాతావరణ సమ తుల్యానికి, పర్యావరణ పరి రక్షణకు జీవరాసులను కాపాడు కోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇందుకోసం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన తరుణం ఆసన్నమైంది.

## అలనాటి మేటి గాయకుడు రఫీ

ప్రముఖ ఉత్తర భారత నేపథ్యగాయకుడు. హిందీ సినీ చిత్ర సీమలో ఒకనాడు మకుటం లేని మహారాజుగా వెలిగాడు. హిందీ సినిమా రంగం 1950 నుండి 1970 కాలం మహమ్మద్ రఫీ యుగం అంటే అతిశయోక్తి గాదు. కేవలం రఫీ పాటలతో వందల కొద్దీ చిత్రాలు విజయం పొందాయనేది నూటికి నూరుపాళ్లు నిజం.తన గాన మాధుర్యంతో ప్రేక్షకులను అలరించిన మహ్మద్ రఫీ 24 డిసెంబర్ 1924 పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించాడు. బాల్యంలో తమ గ్రామానికి వచ్చే ఫకీర్ల గానాన్ని రఫీ అనుకరించే వాడు. అలా చిన్నప్పుడే సంగీతంతో మక్కువ ఏర్పడింది. ఆ క్రమంలోనే ఉస్తాద్ బడే గులామ్ అలీ ఖాన్ వద్ద రఫీ సంగీత శిక్షణలో రాటుదేలాడు. అలా సినిమాల్లో పాటలు పాడడానికి 1944లో బొంబాయి వెళ్లాడు. గావ్ కీ గోరి' అనే హిందీ చిత్రంలో జి.ఎం.దురానీ తో కలిసి రఫీకి మొదటిసారి పాడే అవకాశం వచ్చింది. రఫీ పాడిన తొలి హిందీ గీతమిది. ఆ తర్వాత 1948లో గాంధీజీ హత్య జరిగినపుడు రఫీ 'సునో సునో ఏ దునియావాలో బాపూజీకి అమర్ కహానీ' పాటతో పాపులర్ అయ్యాడు. ఈ పాటకు భారత ప్రధాని నెహ్రూ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్నాడు.హిందీ సినిమా గాన జగత్తులో 1950 నుండి 1970 కాలం మహమ్మద్ రఫీ యుగం అంటే అతిశయోక్తి గాదు. రఫీ హిందీ, ఉర్దూ, మరాఠీ, తెలుగు భాషలలో పాటలు పాడాడు. 17 భాషలలో తన గానంతో అందరినీ అబ్బుర పరచాడు, లతా మంగేష్కర్ ల గాయక జోడీ, హిందీ నేపథ్యగాన చరిత్రలో కొత్త ఒరవడిని, రికార్డును సృష్టించింది.మహ్మద్ రఫీని వరించిన అవార్డులకు లెక్కేలేదు. కేంద్ర ప్రభుత్వంచే పద్మశ్రీ పురస్కారం.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలి





**పెద్దపల్లి అదనపు కలెక్టర్ డి.వేణు.**

**పెద్దపల్లి,డిసెంబర్23(సూర్యరేఖ)** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులకు తెలిపారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.మంథని పట్టణానికి చెందిన ఏ.శంకర్ గౌడ్ మంథని గీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని కే.శంకర్ గౌడ్ అనుమతి లేకుండా ఈత తాటి చెట్లను గీస్తున్నారని,ఇతనిపై ఫిర్యాదు చేసినప్పటికీ సీఐ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని,సంబంధిత అధికారిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుని గీత కార్మికులు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా అబ్కారీ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రామగుండం 6వ డివిజన్ కు చెందిన ఎం.లక్ష్మన్ వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బి.సంతోష్ నాయక్ తనకు కార్పొరేషన్ ద్వారా టీ స్టాల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని,దానికి సంబంధించిన డబ్బులు త్వరగా వచ్చేటట్లు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారికి రాస్తూ విచారించి వెంటనే చర్యలు చేపట్టాలని అదుపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా..



**శివంపేట్,డిసెంబర్23(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలో గుండ్లపల్లి గ్రామనికి చెందిన సింధు స్వామి మృతి చెందారు.గ్రామస్తులు ద్వారా విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని ప్రముఖ సంఘ సేవకులు శివంపేట మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ పులి మామిడి నవీన్ గుప్తా పరామర్శించారు.వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.గ్రామ యువ నాయకులు,గ్రామ అధ్యక్షులు షఫీ యొద్దిన్,గోరె సత్య నారాయణ రెడ్డి,ఎల్కంటి వినోద్, ఉప్పునుతుల దత్తు,మస్కరి సత్య నారాయణ,బాధరి లక్ష్మారెడ్డి,బాధరి నారాయణ రెడ్డి,తాళ్ల శ్రీనివాస్ గౌడ్, తాళ్ల కృష్ణగౌడ్ ,డప్పు నర్సిములు,దినకర్ రెడ్డి, ఎలుక మహబురెడ్డి,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడి టీచర్లకు ప్రాజెక్టు స్థాయి సమావేశం..



**శివంపేట్,డిసెంబర్ 23(సూర్యరేఖ)** అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించాలని సిడిపిఓ హిమా భార్గవి సూచించారు.శివంపేట్ మండల పరిధిలోని రైతు వేదికలో సోమవారం నరసాపూర్ ప్రాజెక్టుకు సంబంధించి ఆరు మండలాల అంగన్వాడీ టీచర్లకు ప్రాజెక్ట్ స్థాయి సమావేశాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా హేమభార్గవి మాట్లాడుతూ ...పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఓ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ధర్మబద్ధంగా ఇందిరమ్మ కమిటీ పనిచేస్తుంది

**నీలం విజయ-రాజు**

**హైదరాబాద్,డిసెంబర్23 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల ప్రకారము ఆరు గ్యారంటీలో భాగంగా రాష్ట్రంలో ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన సర్వే అన్ని జిల్లాలలో జోరుగా సాగుతోంది. ఆత్మకూర్ మండలం,నీరుకుళ్ళ గ్రామం లో సోమవారం కార్యదర్శి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటి సర్వే నిర్వహించారు. ఈ సర్వేను ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు నీలం విజయ,రాజు పరిశీలించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యుడు నీలం రాజు మాట్లాడు తూ...క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే అధికారులు దరఖాస్తు దారుడి అన్ని వివరాలను సేకరిస్తారని ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి ఆరోపణలు రాకుండా,తప్పులు జరగ కుండా లబ్ధిదారులను ఎంపిక చేయడానికి చర్యలు తీసుకుంటోంది అన్నారు.ప్రజా



పాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.వచ్చిన దరఖాస్తులను పరిశీలించి. క్షేత్రస్థాయిలో సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారని దరఖాసుదారునికి కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు వస్తుందిని ఎవరు బాధపడకూడదనివారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిల్ కలెక్టర్ విష్ణు,గూడెపాడ్ మార్కెట్ డైరెక్టర్ పిట్టల రాజేందర్,మండల యూత్ కాంగ్రెస్ పిట్టల రాజ్ కుమార్,యూత్ నాయకులు అల్లం గిరి, మానగాని గోపాల్,పిట్టల రామరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి





**మెదక్,డిసెంబర్23(సూర్యరేఖ)** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.ప్రజా సమస్యలుపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుడు మహేష్ యాదవ్ కుమారుడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**రాజేంద్రనగర్,డిసెంబర్23** శంషాబాద్ మున్సిపాలిటీ కొత్వాల్ గూడకు చెందిన కాంగ్రెస్ నాయకులు మహేష్ యాదవ్ కుమారుడు వేదాంత్ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేదాంత్‌ను ఆయన ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ. వేదాంత్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లింగం యాదవ్,ప్రవీణ్ యాదవ్,శ్రీధర్ యాదవ్, రాజేష్, అంజయ్య,శ్రీనుయాదవ్, రమేష్, బిక్షపతి, రాకేష్, సంజీవ్, జగదీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతు దినోత్సవం సందర్భంగా వరి నాట్లు వేసిన విద్యార్థులు..




**నిజాంపేట,డిసెంబర్23(సూర్యరేఖ)** మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే వరి నాట్లు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి మాట్లాడుతూ... దేశానికి వెన్నుముక రైతు రైతు పండించిన పంటని మనం తింటున్నామని రైతు ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించామన్నారు.దేశానికి దిక్సూచి రైతన్న అని.రైతులను గౌరవించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్,కల్పన,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శౌకత్ పల్లిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే..



**నిజాంపేట,డిసెంబర్23(సూర్యరేఖ)** మండల పరిధిలోని శౌకత్ పల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగింది.ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఇంటింటికి తిరుగుతూ పథకం కోసం వివరాలు సేకరిస్తున్నామని గ్రామ కార్యదర్శి శ్యామల అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట ువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియం చేసుకోవాలని ఇంటికొచ్చిన అధికారులకు పూర్తి వివరాలు తెలియజేయాలని గ్రామస్తులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సూర్యనాయక్,లాల్య నాయక్,కొంతం దుర్గయ్య,మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ఉత్తమ రైతు అవార్డు అందుకున్న రత్నగారి మానస రాజేశ్వర్ రెడ్డి..



**నిజాంపేట,డిసెంబర్23(సూర్యరేఖ)** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఆదివారం నిర్వహించిన జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీతల కార్యక్రమంలో మెదక్ జిల్లా నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన రత్నగారి మానస రాజేశ్వర్ రెడ్డి,అవార్డు అందుకున్నారు.క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు రత్నగారి మానస రాజేశ్వర్ రెడ్డిలను ఎంపిక చేసి యాదగిరిగుట్టలో అవార్డును కన్వీనర్ పావనిరెడ్డి,నేతృత్వంలో చేర్మెన్ గున్న రాజేందర్ రెడ్డి,యానాల ప్రభాకర్ రెడ్డి,చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమానికి రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి,ఆలేరు ఏమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య,పాల్గొన్నారు. ఈ సందర్భంగా రత్నగారి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతంలో ఉన్న తనను జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత కార్యక్రమంలో మెదక్ జిల్లా నుండి ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని ఆయన పేర్కొన్నారు.

## కరెంట్ షాక్ తగిలి రైతు మృతి..



**కొల్చారం,డిసెంబర్23 (సూర్యరేఖ)** విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజువైర్ వేయడానికి జంపర్ ఆఫ్ చేస్తుండగా అదుపుతప్పి ట్రాన్స్ఫార్మర్ పై రైతు పడడంతోవిద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం కొల్చారం మండలం సంగయ్యపేట గ్రామ శివారులో జరిగింది. మృతుని బంధువుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన ముకిరే మల్లయ్య (60) తన వ్యవసాయ పొలం వద్ద వరి నారుకు నీరు పారించడానికి వెళ్లగా ఒక ఫీజులో కరెంటు రాకపోవడంతో విద్యుత్ ట్రాన్స్ఫారం వద్దకు వెళ్లి చూస్తుండగా ఫీజు వైరు పోవడంతో ఏబి స్విచ్ జంపర్ ఆఫ్ చేస్తుండగా అదుపుతప్పి ట్రాన్స్ఫార్మర్ పై పడిపోయాడు.దీంతో విద్యుత్ ఘాతానికి గురైన మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య సత్యమ్మ, కుమారుడు నరసింహులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలకాలి





**ముఖ్యమంత్రి రాకతో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు వెళుతుంది..**

**ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి..**

**ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలో మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**



**కొల్చారం,డిసెంబర్ 23 (సూర్యరేఖ)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మెదక్ జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలికి , పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రోహిత్ రావ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఏలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు.ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అదనపు కలెక్టర్ నగేష్,పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం






సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం..

గతంలో ఎన్నడు లేని విధంగా చర్చిల నిర్మాణానికి మరమ్మత్తులు..

ఆధునీకరణకు,మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు..

అన్ని మతాల సారాంశం మానవసేవయే మాధవ సేవ..

క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్

**కొల్చారం,డిసెంబర్23(సూర్యరేఖ)** మెదక్ జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో మాయ గార్డెన్ లో నిర్వహించిన క్రిస్టమస్ సెలబ్రేషన్స్-2024 వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్,మైనార్టీ సంక్షేమ అధికారి జామలా నాయక్, తాసిహల్దార్ లక్ష్మణ్ బాబుతో కలిసి శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ...క్రీస్తు సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం అన్నారు.గత పాలకులు 10 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే 30 కోట్లతో మెదక్ చర్చిని అభివృద్ధి చేసినట్లుగా వివరించారు. గత పాలకులు మెదక్ జిల్లా అభివృద్ధికి కన్నెత్తి కూడా చూడలేదని, అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచామన్నారుమన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మెదక్ జిల్లాకు వస్తున్నట్లుగా వివరించారు.వినయం,కరుణను ఆచరాత్మకంగా చూపించిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు. ఏసుక్రీస్తు మనుషులను అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి,సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు. ఈ సందర్భంగా క్రిస్టమస్ విందులో శాసనసభ్యులు, ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# భారత కమ్యూనిస్టు పార్టీ వందవ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**తుర్కయంజాల్,డిసెంబర్23(సూర్య రేఖ)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాల గోడపత్రికను సోమవారం తుర్కయంజాల్ చౌరస్తాలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ..సిపిఐ 1926 డిసెంబర్ 26 న ఆవిర్భవించి అనేక పోరాటాలు చేసిందన్నారు.భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొని ఎంతో మంది ప్రాణత్యాగలు చేసి దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిందని అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో భూమి కోసం,భుక్తి కోసం అనే నినాదంతో గెరిల్ల దళాన్ని నడిపి 4 వేల మంది ప్రాణత్యాగం చేసిన ఘనత సిపిఐ పార్టీదని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో సిపిఐ ఎక్కడా రాజీపడకుండా రాష్ట్ర ఏర్పాటు కచ్చితంగా జరగాలని నిరంతరం పోరాటం చేసిందని అన్నారు.సాధించుకున్న తెలంగాణలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు చేస్తుందని తెలిపారు.ఈ తరుణంలోనే సిపిఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని, ప్రజలందరికి ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పల్లపు శివకుమార్,పిల్లి కృష్ణ,బ్రహ్మయ్య,శ్రీను గౌడ్,చెక్క యాదగిరి,కొట్య నాయక్, భాస్కర్, శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్,గండికోట శివ,




వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## కంకర రోడ్డుపై నిత్యం ప్రమాదాలు పట్టించుకోని అధికారులు..

**జీడి చిరంజీవి గౌడ్ నిజాంపేట గ్రామవాసి**



**నిజాంపేట,డిసెంబర్23(సూర్యరేఖ)** నస్కల్ నుండి వేరే గ్రామాలకు వెళ్లాలనుకున్న నిజాంపేట నుంచి వెళ్లాల్సిందే..నిజాంపేట నుండి నస్కల్,రాంపూర్,గ్రామాల వరకు రోడ్డు పనులు పూర్తి కాకపోవడం కంకర రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందులు గురవుతున్నాం.కంకర పోసి ఏడాది గడుస్తున్న ఇప్పటికి డాంబర్ రోడ్డు పోయాక కాలయాపన చేస్తున్నారు. నిత్యం ప్రమాదాలకు గురవుతున్న అధికారులు నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు.త్వరత గతిన డాంబర్ రోడ్డు పనులు ప్రారంభించాలి.

## డయాలసిస్ పేషెంట్ కు ఆర్థిక సహాయం..



**రామగిరి/పెద్దపల్లి,డిసెంబర్ 23(సూర్యరేఖ)** రామగిరి మండలం పేటలోని ఎస్సీ కాలనీకి చెందిన కన్నూరి బాణయ్య గత కొన్ని రోజులుగా డయాలసిస్ వ్యాధి సోకి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయాన్ని కాంగ్రెస్ నాయకులు ముత్తారం మండల మాజీ జెడ్పీటీసి మైదం భారతి వరప్రసాద్ తెలుసుకొని అతన్ని పరామర్శించారు.వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మైదం బుచ్చయ్య,మాజీ ఉపసర్పంచ్ అట్టె తిరుపతిరెడ్డి,సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి,కుర్రే కొమురయ్య,రామగిరి మండలం యూత్ ఉపాధ్యక్షుడు గోడిశేల సంతోష్,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కన్నూరి శ్రీకాంత్,నాయకులు కన్నూరి కిరణ్,కన్నూరి వంశీ బొడ్డు కృష్ణ, ఇల్లందుల కిరణ్,గోడిశేల రాజయ్య,కన్నూరి మైసయ్య,రత్న రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ప్రజల సమస్యలే కాంగ్రెస్ మొదటి ఎజెండా**

**చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి**






**తుర్కయంజాల్,డిసెంబర్23(సూర్యరేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి స్పష్టం చేశారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 18,19,22 వ వార్డులలో రూ.4.10 కోట్లతో అభివృద్ధి పనులను మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ లు శంకుస్థాపన చేశారు.18 వ వార్డు కౌన్సిలర్ కాకుమాను సునీల్,19వ వార్డు కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్,22వ వార్డు కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య,నాయకులతో కలసి సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మెన్ అనురాధ రామ్ రెడ్డి మాట్లాడుతూ..ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,తెలంగాణ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి సహకారంతో ఎలాంటి సమస్యలు ఉన్నా తుర్కయంజాల్ మున్సిపాలిటీ 24 వార్డులలో అభివృద్ధి పనులను పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ప్రతి వార్డులో మౌలిక వసతులు, సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,ఇంటింటికి మంచినీళ్లు,విద్యుత్, వీధిలైట్లు, కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ అమరేందర్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్లు నక్క శివలింగం గౌడ్,బొక్క రవీందర్ రెడ్డి,కొంద్రు మల్లేష్,కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి,మర్రి మాధవి మహేందర్ రెడ్డి,విజయనందరెడ్డి,ఏఈ బిక్షపతి,దూదిమెట్ల వెంకటేష్ యాదవ్,వేముల శంకర్,హనుమంత్ గౌడ్,నరసింహ,పెద్దయ్య,శేఖర్ యాదవ్, డాక్టర్ రాగ్యా నాయక్,శంకర్ నాయక్,మాజీ వార్డ్ నెంబర్ రాజు నాయక్,సాయి ప్రియ కాలనీ అధ్యక్షుడు కృష్ణ,సత్యనారాయణ,వెంకట్రావు,శ్రీనివాస్ రెడ్డి,బాయ్ ముత్కల శీను, ప్రవీణ్,పల్లె రాజు,ప్లంబర్ కృష్ణ,భాస్కర్ రెడ్డి,సభావాట్ శంకర్ నాయక్,శేఖర్ రెడ్డి,బోరో నాయక్,రాములు,అశోక్,భాస్కర్,ఎండి షఫీ,నాగరాజు,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యావంతులైన యువతను వ్యవసాయం వైపు వెళ్లే విధంగా ప్రోత్సహించాలి










**వ్యవసాయం లాభసాటిగా ఉండకపోవడం వల్లనే రైతులు సంక్షోభం ఎదుర్కొంటున్నారు..**


**ఆసంక్షోభ నివారణకు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిష్కారాలు చూపించాలి..**

**మాజీ మంత్రి డాక్టర్ ఎన్.రఘువీరా రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 23** విద్యావంతులైన యువతను వ్యవసాయం వైపు ఆకర్షించడంపై నేడు మనందరం దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి డాక్టర్ ఎన్.రఘువీరా రెడ్డి సూచించారు.లేకపోతే భవిష్యత్ తరాలు ఇబ్బందులు ఎదుర్కొంటాయన్నారు.వ్యవసాయం లాభసాటిగా ఉండకపోవడం వల్లనే రైతులు సంక్షోభం ఎదుర్కొంటున్నారని. ఆసంక్షోభ నివారణకు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిష్కారాలు సూచించాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రెండు రోజులపాటు నిర్వహించిన వజ్రోత్సవ ఉత్సవాల ధన్యవాదాల సమావేశం సోమవారం సాయంత్రం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రఘువీరారెడ్డి హాజరై ప్రసంగించారు. 50 ఏళ్ల క్రితం తాను ఇదే విశ్వవిద్యాలయంలో బిఎస్సిలో చేరుదామనుకున్నప్పటికీ ఇంటర్ మార్కులు తక్కువ రావడం వల్ల చదవలేకపోయానని కానీ తర్వాత సుమారు 11 సంవత్సరాలు పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ మంత్రిగా రైతాంగానికి సేవలు అందించే అవకాశం చిక్కిందన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి తీసుకువచ్చామన్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ప్రథమ స్థానంలోకి తీసుకురావాలని ఆయన సూచించారు.వ్యవసాయ విశ్వవిద్యాలయ అంశాలకి సంబంధించి తాను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక ఇస్తానని..హామీ ఇచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం అత్యున్నత స్థానాలకి ఎదిగినప్పుడు,రైతులకు పూర్తిస్థాయిలో ప్రయోజనాలు కలుగుతాయని రఘువీరారెడ్డి అన్నారు.2004 - 2014 మధ్య వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక వెలుగు వెలిగిందని తర్వాత ఆ వెలుగులు మసక బారిపోయాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్,పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు.వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తమ ప్రభుత్వానికి వ్యవసాయం,విద్య అత్యంత ప్రాధాన్యత అంశాలు అన్నారు.గత కొంత కాలంగా పెండింగ్ లో ఉన్న ఉపకులపతుల నియామకాలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి చేశామన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ పురోగతి కోసం పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని హర్కర వేణుగోపాల్ స్పష్టం చేశారు.అందరి సహకారంతో వజ్రోత్సవ ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు.గత చరిత్రని స్మరించుకుంటూ భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు ఈ వజ్రోత్సవాలు ఉపకరిస్తాయన్నారు.అనేక మంది మాజీ మంత్రులు,మాజీ ఉపకులపతులు, పూర్వ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది కృషితో విశ్వవిద్యాలయ అభివృద్ధికి పాటుపడతానని అల్దాస్ జానయ్య హామీ ఇచ్చారు. వజ్రోత్సవాలు తమకు స్ఫూర్తినిచ్చాయని బోధన,బోధనేతల సిబ్బంది,విద్యార్థినీ,విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్డు నిర్మాణంపై పట్టింపేది.?





**ఉప్పర్ పల్లిలో అనుమతులు తీసుకోకుండా షెడ్డు నిర్మాణం..**

**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..**

**రహదారిని కబ్జా చేసి అడ్డంగా షెడ్డు నిర్మాణం..**

**జనవాసాల్లోని షెడ్డును కుల్చివేయాలని**

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి డిమాండ్**




**రాజేంద్రనగర్,డిసెంబర్ 23** రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లిలోని గృహ నివాసాల్లో ఏలాంటి అనుమతులు లేకుండా రోడ్డును కబ్జా చేసి అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డును కూల్చివేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామ ఇంద్రపాల్ రెడ్డి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ ను కోరారు.ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో డిఎంసికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సామ ఇంద్రపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..ఉప్పర్ పల్లి సర్వేనెంబర్ 18/4,18/5 లలో ఉప్పర్ పల్లికి చెందిన ప్రదీప్ రెడ్డి 25 ఫీట్ల రోడ్డును కబ్జా చేసి అక్రమంగా షెడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జనావాసాల మధ్య అక్రమ షెడ్లు,గోదాంలు నిర్మించి వివిధ కార్యకలాపాలకు వినియోగిస్తే అగ్ని ప్రమాదలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. అనుమతులు తీసుకొని భారీ నిర్మాణాలు చేపట్టిన భవనాల్లోనే సరైన జాగ్రత్తలు పాటించకపోవడం ప్రమాదాలకు దారితీస్తోందన్నారు. అక్రమంగా నిర్మించిన షెడ్ల నిర్మాణాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.గోదాంలు షెడ్ల నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అవసరం అధికారులకు ఎంతైనా ఉందన్నారు.షెడ్డు నిర్మాణంతో పాటు దాదాపు 400 గజాల రోడ్డు స్థలాన్ని సైతం ఆక్రమించిన నిర్మాణదారునిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పీఎస్ఎంఎల్ కాలనీలో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన కౌన్సిలర్






**ఆందోల్,డిసెంబర్23(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డులో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్కరించడం జరుగుతుందని కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యనారాయణగౌడ్ అన్నారు.సోమవారం వార్డు పరిధిలోని పిఎస్ఎంఎల్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 9 వ వార్డు కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యనారాయణగౌడ్, పీఎస్ఎంఎల్ కాలనీ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బేగరీ ప్రశాంత్ తో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ..కౌన్సిలర్ నల్ల శివ లక్ష్మిసత్యనారాయణ గౌడ్ 9 వ వార్డు కౌన్సిలర్ గా చాలా అభివృద్ధి పనులు చేయడం తమకు సంతోషంగా ఉందన్నారు.ఇలాంటి కౌన్సిలర్ ఉండడం అదృష్టమని,అందరితో కలుపుగోలుగా ఉంటూ ఏ చిన్న సమస్య ఉన్నా తన సమస్యగా భావించి పరిష్కరిస్తారని అన్నారు.ప్రత్యేకంగా కలెక్టర్ వద్దకు ఈ ప్రహరీ గోడ సమస్యను తీసుకెళ్లి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారన్నారు.కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఇలాంటి ఎన్నో అద్భుత కార్యక్రమాలు చేపట్టారన్నారు.సీసీ రోడ్లు,డ్రైనేజీలు,మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత కౌన్సిలర్ కే దక్కుతుందని గుర్తు చేశారు.ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కాలనీవాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, మోసిన్,కాంట్రాక్టర్ శ్రీకాంత్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి..

**విద్యార్థి నైపుణ్యాన్ని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు గుర్తించాలి..**

**రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్**





**రాజేంద్రనగర్,డిసెంబర్23** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు.ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం సైతం విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు పనిచేస్తుందని ఆయన వివరించారు.రంగారెడ్డి జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో రాజేంద్రనగర్ శివరాంపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి సత్తా చాటాడు.ఏకంగా జిల్లా స్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించాడు.దీంతో ఆ విద్యార్థిని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కిషన్ నాయక్ తో కలిసి అభినందించారు.ఈ పోటీలలో 27 మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ...ఇలాగే ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలను ఆడాలని అన్నారు.ప్రతి ఒక్కరిలో ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని,దాన్ని గుర్తించి సానపెడితే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు.ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సాహాన్ని అందించాలని అన్నారు.అంతేకాకుండా ఉపాధ్యాయులు విద్యార్థిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని గుర్తించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థి నైపుణ్యాన్ని గమనించి వారికి చేయూతను అందించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఇలా చేయడం వల్ల విద్యార్థులు తమ నైపుణ్యానికి సాన పెట్టి మరిన్ని విజయాలను సాధించడానికి అవకాశం కలుగుతుందని అన్నారు.

## వరినాట్లు వేసిన విద్యార్థులు..



**రామాయంపేట,డిసెంబర్23(సూర్య రేఖ)** నిజాంపేట మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే వరి నాట్లు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి మాట్లాడుతూ..దేశానికి వెన్నుముక రైతు, రైతు పండించిన పంటని మనం తింటున్నామని,రైతు యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, కల్పన, సోనా పాల్గొన్నారు.

# బీజేపీ..కాంగ్రెస్‌లు అంబేద్కర్‌ను ఏనాడు గౌరవించలే








**ఢిల్లీలో బీజేపీపై దుమ్మెత్తి పోయడానికే వాడుకుంటాండ్లు..**
**మంథనిలో అంబేద్కర్ గురించి మాట్లాడరు..పేరు ఎత్తరు**
**కాంగ్రెస్‌లో బహుజనులాంతా బ్రాహ్మణులు అవుతాండ్లు..**
**ఊపిరి ఉన్నంత వరకు అంబేద్కర్ అనే అంటాం..**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని/పెద్దపల్లి,డిసెంబర్ 23(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కాంగ్రెస్,బీజేపీలు ఏనాడు గౌరవించలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్‌లో కేంద్రహోం మంత్రి అమిత్‌షా అంబేద్కర్ గురించిమాట్లాడిన తీరును ఖండిస్తూ మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తన మనసులోని మాటను బయటపెట్టినట్లుగా బావిస్తున్నట్లు చెప్పారు. ఎప్పుడు అవకాశం దొరికినా బీజేపీ,కాంగ్రెస్‌లు ఓట్ల కోసం అంబేద్కర్‌ను వాడుకున్నారని, ఓట్ల తర్వాత అవమానించిన అనేక విషయాలను చూశామన్నారు. కేంద్ర హోమంత్రి వ్యవహారంపై ఢిల్లీలో ప్రియాంక, రాహుల్ గాంధీలు బీజేపీపై దుమ్మెత్తి పోయడానికే మళ్లీ అంబేద్కర్‌ను వాడుకుంటున్నారని ఆయన అన్నారు.అయితే మంథనిలో మాత్రం కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ గురించి మాట్లాడరని, ఆయనపేరు ఎత్తరని ఎద్దేవా చేశారు.మంథనిలోని కాంగ్రెస్‌లో ఉన్న బహుజనులంతా బ్రాహ్మణులు అయ్యారని ఆయన విమర్శించారు.దేశంలోని 140 కోట్ల ప్రజలకు స్వాతంత్ర్యం ఇచ్చి ఓటు హక్కు కల్పించి ప్రజాసామ్య వ్యవస్థలో గౌరవం ఇచ్చిన మహనీయుడికి కనీస గుర్తింపు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఓటు హక్కు కల్పించాలంటే అనేక షరతులు పెట్టారని, అంబేద్కర్ మాత్రం అట్టడుగు వర్గాలకు కూడా ఓటు హక్కు ఉండాలని,కొట్లాడి ఓటు హక్కు కల్పించారని ఆయన గుర్తు చేశారు.మంథని ప్రాంతంలో ఏ మహనీయుడు గౌరవించబడటం లేదని, కేవలం ఒక్క కుటుంబానికి చెందిన ఇద్దరు తప్ప ఎవరిని గౌరవించడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన కాకాలాంటి నాయకుడికి సైతం గౌరవం దక్కడం లేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ సిద్ధించిందని,నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదం పూర్తిగా అమలు అయిందని,ఆనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్‌కు గౌరవం దక్కేలా 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారని,ఈ చరిత్ర బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందన్నారు.తమకు ఊపిరి ఉన్నంత వరకు అంబేద్కర్ అనే అంటామని,మరోటి అనమని శపతం చేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యత కోసం వారి ఎదుగుదల కోసం పోరాటం చేస్తామని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు.

## నేడు రాజేంద్రనగర్,హిమాయత్ సాగర్,కిస్మత్ పూర్, షాపూర్ లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**రాజేంద్రనగర్/బండ్లగూడ/షాపూర్,డిసెంబర్ 23** రాజేంద్రనగర్,హిమాయత్ సాగర్,కిస్మత్ పూర్, షాపూర్ విద్యుత్ సెక్షన్ల పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు తెలిపారు. రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఉప్పర్ పల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వెంకటేశ్వరకాలనీ, ప్రకాష్ నగర్,హైదర్ గూడ,ఎర్రబోడ పరిసర ప్రాంతాలు,మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నారమ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో నారం,రాజేంద్రనగర్,మాణిక్యమ్మ కాలనీ, గాంధీనగర్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు.

**కిస్మత్ పూర్ లో..**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎల్వీ ప్రసాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కేటీటీ కాలనీ,శ్రీ బాలాజీ ఎంక్లేవ్, రాజా క్షేత్ర,దర్గా కలుస్తాన్,గిరిదారి విష్ట,ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్,కీర్తి విల్లాస్,నమః,మ్యాప్ హర్ కన్స్ట్రక్షన్,80 60 యార్డ్స్ ప్రాంతాల, కె.వి డిఫెన్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆర్ వి నిర్మాన్, ట్రంప్ విల్లా,సాయిబాబా కాలనీ,డిఫెన్స్ కాలనీ,రాంకీ విల్లా,ఖాదర్ ఎన్నారై, ప్రాంతాలలో వివిధ మరమ్మత్తుల నిర్వహణ నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.మల్లేష్ రాజ్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ లో...**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని పెద్ద మంగళారం విద్యుత్ ఫీడర్, మాధవి నగర్ విద్యుత్ ఫీడర్,సాయిరాం నగర్ విద్యుత్ ఫీడర్,మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బి.అమర్ సింగ్ తెలిపారు.ఈ విద్యుత్ ఫీడర్ లో గల ప్రాంతాలైన హీరా కాలనీ,సన్ సిటీ ప్రధాన రహదారి, సివైఆర్ కన్వెన్షన్,భాగ్యనగర్ ఓల్డ్ కాలనీ,కపిల్ నగర్, పిఅండ్ టికాలనీ,ఏబిసిడి,స్పెషల్ బ్లాక్, విశ్వాస నగర్,మ్యాపులో టౌన్-1,కీర్తి రిచ్మండ్ విల్లాస్, మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్,ప్రాంతాలలో విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించటానికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

**షాపూర్ లో..**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ప్రవచనం విద్యుత్ ఫీడర్,స్వామీజీ కుటీరం విద్యుత్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, పార్కింగ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వివిధ మరమ్మత్తుల నిర్వహణ నిమిత్తం సమతా మూర్తి విగ్రహం ప్రాంతం, స్వర్ణ భారతి ట్రస్ట్,జిమ్స్ హాస్పిటల్, ముచ్చింతల్ గ్రామం,మేకల బండ తాండ,మదనపల్లి పాత తాండ, జేబీఎం గార్డెన్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శంషాబాద్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ రమేష్ తెలిపారు.విద్యుత్తు వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# గణితశాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ సేవలు మరువలేనివి

### శ్రీరామ్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపల్ సుగుణ





**రాజేంద్రనగర్,డిసెంబర్23** గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ సేవలు మరువలేనివని శ్రీరామ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ సుగుణ అన్నారు.శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన వారికి ప్రిన్సిపల్ సుగుణ బహుమతులను అందజేశారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.మనలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి తార్కిక పరిజ్ఞానం అవసరమని,దానికి మూలం గణితం అని వివరించారు.గణిత శాస్త్రంలో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించిన వారు ఎందరో ఉన్నారని అన్నారు.భారతదేశంలో గణిత శాస్త్ర అభివృద్ధిలో శ్రీనివాస రామానుజన్ చొరవ ఎంతో ఉందని అన్నారు.ఆయనను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకుంటారని వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్,పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్,ఉపాధ్యాయులు లత, ఆశాజ్యోతి,షేక్ అల్లావలి,ముస్తఫా,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన షేక్ అల్లావలిని ఉపాధ్యాయులు అభినందించారు.

### బిల్డింగ్ పైకి ఎక్కి యువకుడు హల్ చల్



**రామాయంపేట,డిసెంబర్23(సూర్య రేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన నవీన్ అనే యువకుడు గ్రామంలో ఉన్న ఓ ఇంటి యజమాని బిల్డింగ్ వద్దకు వెల్లాడు.అక్కడ ఉన్న బిల్డింగ్ చివరి అంతస్తుపై వరకు ఎక్కి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లక్ష్మణ్ ఆ ఇంటి యజమాని తనకు డబ్బులు ఇవ్వాలని,తాను డబ్బులు ఇచ్చే వరకు బిల్డింగ్ దిగేది లేదంటూ బిల్డింగ్ పై నుంచి కిందకి దూకి ఆత్మహత్య చేసుకుంటానని,హల్చల్ చేసిన సంఘటన జరిగింది.గ్రామస్తుల సమాచారంతో ఈ విషయం తెలుసుకున్న రామాయంపేట పోలీసులు ఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని యువకుడిని సముదాయించి ఎట్టకేలకు బిల్డింగ్ పైనుంచి కిందకు దింపినట్లు తెలిసింది.పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉంది.

### సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**రామాయంపేట,డిసెంబర్23(సూర్య రేఖ)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 2025 -26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థుల కోసం ఇంగ్లీష మీడియం 5 వ తరగతిలో ప్రవేశం పొందడానికి 4వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం దరఖాస్తులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు రామాయంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు.ఈ ప్రవేశాలకు ఎస్సీ,ఎస్టీ,బీసీ, జనరల్ విద్యార్థులు ఈ నెల 21వ తేదీ నుండి ఫిబ్రవరి 1వ తేది వరకు రూ.100 రుసుము చెల్లించి అర్హత గల విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని,ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

### ప్రజావాణితో ప్రజలకు చేరువ !

**సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం..**
**మండల స్థాయిలో ప్రజావాణికి ఆదరణ..**




**రామాయంపేట,డిసెంబర్23(సూర్య రేఖ)** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టడమే కాకుండా సత్వరమే పరిష్కారానికి ఏర్పాటు చేయబడిందే ప్రజావాణి కార్యక్రమం.రామాయంపేట మండలంలోని అనేక సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు నేరుగా రామాయంపేట తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రజనీకుమారికి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుంది.అయితే ప్రజావాణి రామాయంపేటలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించడం జరుగుతుంది.రామాయంపేట మండలము నుంచి జిల్లా కేంద్రానికి వచ్చి కలెక్టర్‌కు,అధికారులకు వినతులు అందించాల్సిన పరిస్థితి.ఒకవేళ సమస్య పరిష్కారం కాకుంటే మళ్ళీ ప్రజావాణి కార్యక్రమానికి ఇక్కడికే రావాల్సిన పరిస్థితి.జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న గ్రామాలు,మండలాలు తరచూ రావడానికి వీలుంటుంది.జిల్లా కేంద్రానికి సుదూరంలో ఉన్న మండలాలు,కుగ్రామాల ప్రజలు తరచూ కలెక్టరేట్ కార్యాలయానికి రావాలంటే ప్రయాసతో కూడుకున్న పని.ఈ దుస్థితిని దృష్టిలో పెట్టుకొని మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.దీంతో అర్జీదారులకు ప్రయాణంతో పాటు సమస్య పరిష్కారానికి అనుకూలంగా మారింది.ఎక్కడికక్కడే మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి ద్వారా అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి అక్కడికక్కడే సమస్యకు పరిష్కారం చూపుతున్నారు.దీంతో సమస్య పరిష్కారంతో పాటు ప్రయాణ ఖర్చులు,సమయం కలిసివస్తోందని బాధితులు చెబుతున్నారు.

**ప్రజలకు చేరువయ్యేందుకే**
**- రజనీకుమారి,తహసీల్దార్,రామాయంపేట**

ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమైన నుంచి ఇప్పటివరకు 419 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.అందులో ఇప్పటివరకు 34 సమస్యలను పరిష్కారం చేసినట్లు తెలిపారు.మిగతా పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు 115 పెండింగ్లో ఉన్నాయని వాటిని త్వరలోనే వాటిని పరిష్కరిస్తాం.జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణితో పాటు మండల స్థాయిలో తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ చేపడుతున్నాం.దీనివల్ల ప్రజలకు చేరువవడమే కాకుండా వారి సమస్యకు సత్వర పరిష్కారం లభిస్తుంది.ఏదైనా పై స్థాయిలో సమస్య ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించడం జరుగుతుంది. ప్రధానంగా ప్రజావాణి ద్వారా పిటిషన్‌కు తక్షణ ప్రతిస్పందనతో పాటు అక్కడికక్కడే సంబంధిత అధికారుల నుంచి సమాచారం తెలుస్తోంది.ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేసేందుకు పర్యవేక్షణ వ్యవస్థ కూడా ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా కలెక్టర్ నెలవారీ సమీక్షా సమావేశాలలో జిల్లా అధికారులను సమీక్షిస్తారు.మండల స్థాయి అధికారులను సమీక్షించడం ద్వారా ఫిర్యాదుపై తదుపరి చర్యలను ప్రత్యేక అధికారులకు అప్పగిస్తారు.ప్రధానంగా పిటిషన్ తదుపరి చర్య కోసం కలెక్టరేట్‌కు వెళ్లే ప్రజల బాధను తగ్గించడం జరుగుతుంది.ప్రజావాణి వెబ్‌సైట్‌లోకి ప్రవేశించి ప్రజలు పిటిషన్ స్టేటస్‌ను తెలుసుకోవచ్చు.

# జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి

**అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు ధర్నా**

**జీవో కాపీలను దగ్ధం చేసిన రైతు సంఘం నాయకులు**




**నరసరావుపేట :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నరసరావుపేటలో గాంధీ పార్క్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జీవో కాపీలు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గత 26 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు దల్లేవాలు ప్రాణాలు కాపాడాలని, ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణచివేతను ఆపాలని, అక్రమంగా నిర్బంధించిన నోయిడా గ్రేటర్ నోయిడా రైతులందరినీ లక్సర్ జైలు నుండి తక్షణమే విడుదల చేయాలని, జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని కేరళ తరహాలో రుణమాఫీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ద్వారా ద్రౌపది ముర్ము కి లేఖ పంపడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో కె వి వి ప్రసాద్ మాట్లాడుతూ,13 నెలలు పోరాటంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలు ఉపసంహరించుకుంటున్నామని చెప్పిన వారు, నేడు దొడ్డిదారిన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం పేరుతో వ్యవసాయం మొత్తాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పేదానికోసం ప్రయత్నం చేయడం రైతులను వంచించటమేనని విమర్శించారు. అదేవిధంగా ఆహార సబ్సిడీ పై నగదు బదిలీని ప్రోత్సహించడం, ఆహార భద్రత దెబ్బతీయటంలో భాగంగా ఎఫ్సిఐ ని నిర్వీర్యం చేయటం, ఆహార సబ్సిడీని, ఎరువులు సబ్సిడీని గత మూడు సంవత్సరాలుగా తగ్గిస్తూ రావటం వ్యవసాయం పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని విమర్శించారు. కావున రైతాంగం ఐక్యంగా నిలబడి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ మార్కెట్ విధానాన్ని వెనక్కి తీసుకునే వరకు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కౌలు రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ మాట్లాడుతూ, గత రైతాంగ పోరాట సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవీ అమలు జరపకుండా, నేడు వ్యవసాయ మార్కెట్ల ను దెబ్బతీసి కార్పొరేట్లకు అప్పజెప్పే దానిలో భాగంగా ఈ విధానాన్నితీసుకురావడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా స్వామినాథన్ సిఫారసులు ప్రకారం గిట్టుబాటు ధరల చట్టం చేయాలని, మరియు కేరళ తరహాలో రుణమాఫీ చట్టం చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే మరోసారి రైతాంగం ఢిల్లీ తరహా పోరాటం నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు.ఆల్ ఇండియా కిసాన్ మహాజనసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు మాట్లాడుతూ, కార్పొరేట్ శక్తులు భారతదేశంలో వ్యవసాయాన్ని కబళించడానికి పూనుకొంటుందని దానికి పూర్తిస్థాయిలో కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలకటం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన డిమాండ్లు పరిష్కారం చేసే దానికోసం కేంద్ర ప్రభుత్వంముందుకు రావాలని కోరారు. ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రెడ్ బాష మాట్లాడుతూ డిసెంబర్ 9, 2021 నాడు కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన హామీలు అమలు జరిపే దానికోసంవెంటనే రైతులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. పిడిఎం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయాలని చూసి కేంద్ర ప్రభుత్వ చర్యలను రైతాంగం ఐక్యంగా ఎదుర్కోవాలని, వీరికి పూర్తి స్థాయిలో మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఉలవపూడి రాము, అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ, లక్షాధికారి నల్లపాటి రామారావు, వలి, సైదా,హరిబాబు, బోసు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు

**సేవా కార్యక్రమలు చేయడం చాలా అభినందనియం**

**ఏస్ ఓ టు జీఎం రఘుపతి**




సింగరేణి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సింగరేణి యువబలగం రామగుండం రీజియన్ వారి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి మైదానం నందు ఉదయం 7గంటలకు ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య గారిచే దాదాపు వంద మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు చేసి వారికి ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్జీ త్రీ ఏరియా ఎస్ ఓ టు జిఎం రఘుపతి మాట్లాడుతూ సింగరేణి లో పనిచేసే యువ కార్మికులు అటు రక్షణ కూడిన ఉత్పత్తి లో కృషి చేయడంతో పాటు, సామాజిక బాధ్యతగా కార్మికులు అంత ఒక బృందంగా ఏర్పడి ప్రతి నెల ఒక వంద రూపాయలు జామచేస్తూ వచ్చిన మొత్తమును సేవ కార్యక్రమాలకు ఉపయోగించడం చాలా సంతోషకరమైన విషయము అని, షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శరణ్య గారిని అభినందిస్తూ, సింగరేణి యువ బలగం టీం సభ్యులు గతంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసరవస్తువులు, ఒక కాంట్రాక్టు కార్మికుడికి వైద్య ఖర్చులు నిమిత్తం సహాయం చేయడం, అలాగే ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి చనిపోతే వారి కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఇలాంటి మంచి కార్యక్రమాలను భవిష్యత్తులో ఈ యొక్క బృందం సంఖ్య పెరిగి ఇంకా ఉన్నతమైన సేవ కార్యక్రమాలు చేయాలని సింగరేణి యువ బలగం టీం సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఈ యె?క్క బృందానికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సురేష్,సంతోష్, శేషీ కుమార్, మారుతి,బెల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి



**వనపర్తి :** వనపర్తి జిల్లా కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎంపి మల్లు రవి మాట్లాడుతూ దేశ ప్రజలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యంని కాపాడడం కోసం రక్షణ కవచం లాగా ఏర్పడి దేశాన్ని రక్షిచాలి అని అన్నారు. అంబేద్కర్ ను అవమానం చేసి మాట్లాడిన బిజెపి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పి ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.భారత ప్రజలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రక్షించాలి. భారత పౌరులకు హక్కులు, స్వచ్ఛలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించారు. వాటిని హరించకుండా భారత దేశ పౌరులు గట్టిగా సమాధానం చెప్పాలని అని అన్నారు. రాజ్యాంగానికి పట్టాదారులు ప్రజలు.రాజకీయ నాయకులు కౌలు దారులు లాంటివారు కొద్దీ రాజులు ఉండిపోయేవారు మాత్రమే అన్ని అన్నారు.ప్రజాస్వామ్యం మీద దాడి చేసిన బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి అని అన్నారు. పార్లమెంటులో అంబేద్కర్ కు జరిగిన అవమానాన్ని దేశం లో ఉన్న ప్రజలందరూ గమనించారు అన్ని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఇండియా కూటమి నేతలు పార్లమెంటులో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేస్తూ అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశాం అన్నారు. ప్రధానమంత్రి మోడీ,అమిత్ షా రాజ్యాంగం,ప్రజాస్వామ్యం పై దాడి చేస్తున్నారు అన్ని అన్నారు.ప్రజల హక్కులను కాలరాస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వంని గద్దె దించే విధంగా భారత పౌరులు కృషి చేయాలి అన్నారు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పి ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్త కంఠంతో ఖండించారు అని అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ మున్సిపల్ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు చీర్ల సత్యం సాగర్ సుమిత్ర యాదగిరి సత్యమ్మ శరవంద చంద్రకళ ఎల్ఐసి కృష్ణ భువనేశ్వరి శ్యామ్ వినోద్ యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి మండల నాయకులు గోపాల్ పేట్ మండల ఇంచార్జ్ సత్యశిల రెడ్డి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ వెంకటాపూర్ సగర సంఘం నూతన కమిటీ ఏర్పాటు..





**రంగారెడ్డి,డిసెంబర్23** రాష్ట్రంలోని సగర సోదరులందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని రంగారెడ్డి జిల్లా సగర సంఘం అధ్యక్షులు మర్క సతీష్ సగర పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లా పరిధిలోని మల్లాపూర్ వెంకటాపూర్ గ్రామ సగర సంఘం నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు మర్క సతీష్ సగర సమక్షంలో ఎన్నుకున్నారు.గ్రామ సగర సంఘం కార్యస్థలంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో గ్రామ సగర సంఘం పెద్దలు,యువకులతో చర్చించి, సంప్రదింపుల అనంతరం ఏకాభిప్రాయంతో నూతన కమిటీని ప్రకటించారు.ఈ నూతన కమిటీ అధ్యక్షులు సందా నాగరాజు సగర,ప్రధానకార్యదర్శి ముత్యాల వినోద్ సగర,కోశాధికారి కుంచేటి బాలరాజు సగర,ఉపాధ్యక్షులు బలుగురి సురేష్ సగర,మెరుగు కృష్ణ సగర,సలహాదారుడు బలుగూరి విజయ్ సగర,సంయుక్త కార్యదర్శులు కుంచేటీ సాయిరామ్ సగర,కుంచేటీ దయాకర్ సగర,బర్ల శ్రీనివాస్ సగర,కార్యనిర్వాహన కార్యదర్శులు బలుగురు శ్రీశైలం సగర,ప్యాట బలరాం సగర,సందా యాదగిరి సగర,ప్రచార కార్యదర్శులు బాలుగురి శ్రీకాంత్ సగర,కూతురు రాకేష్ సగర, ముత్యాల రమేష్ సగరలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సగర సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మర్క సతీష్ సగర మాట్లాడుతూ..సగర సోదరులు ఐక్యంగా ఉండి పోరాడాలన్నారు.రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా సగరులు వెనుకబడి ఉన్నారని గుర్తుచేశారు. ఈ నూతన కమిటీ సగరుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శ్రీకాంత్ సగర,కోశాధికారి నాగరాల నారాయణ సగర,జిల్లా యువజన సంఘం అధ్యక్షులు చింతల రవి సగర,ప్రధాన కార్యదర్శి మోడల సాయికుమార్ సగర,పెద్ద మంగళారం సగర సంగం అధ్యక్షుడు ఉప్పరి సాంబ సగర,ఉపాధ్యక్షులు చింతల మోనాకర్ సగర,గ్రామంలోని సగర బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే..ప్రజావాణి

**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే. రవికుమార్**



**రాజేంద్రనగర్,డిసెంబర్ 23** సమస్యల పరిష్కారానికి ప్రజావాణి దోహదపడుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ అన్నారు.సోమవారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ అధికారుల బృందంతో కలిసి దరఖాస్తు స్వీకరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ%ఔ%ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించడానికి దోహదం చేస్తుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడం జరుగుతుందని వివరించారు.ఇంజినీరింగ్,టౌన్ ప్లానింగ్,టాక్స్ సెక్షన్‌లోని ప్రతి విభాగానికి ఒకటి చొప్పున 3 ఫిర్యాదులు అందాయని తెలిపారు.ఉప్పర్ పల్లిలో అక్రమంగా షెడ్డు నిర్మాణంపై స్థానికులు అధికారులు ఫిర్యాదు చేశారు.ఆయా దరఖాస్తులపై విచారణ చేపడుతామని డిప్యూటీ కమిషనర్ కే.రవికుమార్ తెలిపారు.ప్రజావాణిలో సర్కిల్ వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలు 2024 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ :** ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు,సింగిల్ విండో చైర్మన్ శివయ్య, నియోజకవర్గంలోని 7 మండలాల నుండి హాజరైన ఫాస్టర్లు, క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు.మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది.ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుంది. భవిష్యత్ లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వండి.హుస్నాబాద్ లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ గౌరవాన్ని పెంచేలా వారికి భవన నిర్మాణానికి స్థలం అప్పగించాలి.మత విశ్వాసం ఏసు ప్రభువు యొక్క ఆలోచన విధానం ప్రేమ ఆప్యాయతలు ముందుకు తీసుకుపోతున్నం.నిత్యనూతనంగా 2 వేల సంవత్సరాల క్రితం ఏసు ప్రభువు జన్మించినప్పటికి ఆయన ప్రార్థనలు ప్రేమ ఆప్యాయతలతో ముందుకు పోతున్నాం.మానవీయ విలువలతో అందరూ కలిసి ఉండి ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ ఆప్యాయతలు ముందుకు పోవాలి.ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్న.ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు పోయేలా ఆశీర్వదించాలని ఆ ప్రభువునువేడుకుంటున్నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుండి అందరూ బాగుండాలి. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నం.

## రాయగిరి స్కూలు పరిశీలించిన కలెక్టర్

**భువనగిరి :** భువనగిరి మండల కేంద్రంలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేసారు. వంటను పరిశీలించారు . వంటలో సరిపడా పప్పు ఉ కూరగాయలు వేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ కమిటీ ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు . హెడ్ మాస్టర్ కి షోకాస్ నోటీస్ జారీచేశారు. ఫుడ్ కమిటీ టీచర్ కి షోకాస్ నోటీస్ జారీచేశారు . వంట సామాను పరిశీలించారు . ఉప్పు మరియు కారం పొడి డాబాలు కూడా శుభ్రంగా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని ఆదేశించారు. గవర్నమెంట్ ఇచ్చిన మెనూ ప్రకారం కాకుండా మీ ఇష్టం వచ్చిన మెనూ పెడితే చర్యలు తప్పవన్నారు. హెడ్ మాస్టర్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చూపించాలన్నారు. విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.





# కంటెంట్ ఉన్న క్లైమాక్స్ చాలు.. బొమ్మ హిట్టు..

ఏ సినిమాకైనా క్లైమాక్స్ కీలకం. అది బాగుంటే బొమ్మ బ్లాక్‌బస్టర్. అందుకే క్లైమాక్స్‌పైనే ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారు మన దర్శకులు. మరీ ముఖ్యంగా చివరి 5 నిమిషాల్లోనే సినిమాపై ఉన్న ఒపీనియన్ కూడా మారిపోయేలా క్లైమాక్స్ రాసుకుంటున్నారు. తాజాగా మరో సినిమాకు ఇదే చేస్తున్నారని తెలుస్తుంది. మరింతకీ ఏంటా సినిమా..? ఓ కథనే ఎలా మొదలుపెట్టాం అన్నది కాదు.. ఎలా ముగించాం అనే దాన్ని బట్టే దాని స్థాయి డిసైడ్ అవుతుంది. మన దర్శకులు కూడా దీనిపైనే ఫోకస్ చేస్తున్నారిప్పుడు. కావాలంటే మొన్న దివాళికి వచ్చిన క, లక్కీ భాస్కర్ సినిమాలనే తీసుకోండి. ఈ సినిమాలకు క్లైమాక్స్ ప్రాణం. మరీ ముఖ్యంగా క సినిమాకు క్లైమాక్స్ ఆయువు పట్టు. రెండున్నర గంటల క సినిమాలో చివరి 2 నిమిషాల్లోనే ట్విస్ట్ రివీల్ చేసారు దర్శకులు ద్వయం సుజీత్, సందీప్. వాళ్ల రైటింగ్‌కు ఫిదా అవ్వని ఆడియన్స్ లేరేమో..? ఆ క్లైమాక్స్ కారణంగానే సినిమా బ్లాక్‌బస్టర్ అయింది. మిగిలిన సినిమా అంతా ఎలా ఉన్నా.. చివరి 2 నిమిషాల వరకు కథను హోల్డ్ చేసారు దర్శకులు. ఇది కిరణ్ సబ్బవరం కెరీర్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్. అలాగే లక్కీ భాస్కర్ క్లైమాక్స్ కూడా అంతే. చివరి 5 నిమిషాల్లో వెంకీ అట్లూరీ మ్యాజిక్ చేసారు.హీరో 100 కోట్లు ఇచ్చేయడంతో కథ ముగిస్తే లక్కీ భాస్కర్ మంచి సినిమా అయ్యుండేది.. కానీ అక్కడ్నుంచే వెంకీ స్క్రీన్ ప్లే మ్యాజిక్ మొదలైంది. తాజాగా గేమ్ ఛేంజర్ క్లైమాక్స్‌నూ అలాగే డిజైన్ చేస్తున్నారు శంకర్. బేసిక్‌గానే అపరిచితుడు, రోబో, 2.0 లాంటి సినిమాల్లో క్లైమాక్స్ అదిరిపోతుంది. గేమ్ ఛేంజర్ వీటికి మించి ఉంటుందని తెలుస్తుంది. అదెలా ఉండబోతుందో తెలియాలంటే జనవరి 10 వరకు ఆగాల్సిందే.



## జైలర్ 2 వచ్చేస్తుంది

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ చిత్రంలో నటిస్తున్నారు. గత సెప్టెంబర్‌లో మొదలైన ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం విదేశాల్లో శరవేగంగా జరుపుకుంటుంది. నటుడు రజనీకాంత్‌తో పాటు నాగార్జున, శృతి హాసన్, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ షాహిర్, సందీప్ కిషన్ కూడా ఈ చిత్రంలో నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, తదుపరి చిత్రాన్ని 2025 మేలో విడుదల చేయనున్నట్టు సమాచారం. రజినీ 171వ సినిమాగా రాబోతున్న ఈ సినిమాను పూర్తిగా యాక్షన్, క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందిస్తున్నారు. ఇదిలా ఉంటే.. రజినీ కెరీర్ లో భారీ విజయాన్ని అందుకున్న సినిమా జైలర్. ఈ చిత్రానికి నెల్సన్ దర్శకత్వం వహించారు. తాజాగా జైలర్ 2కు సంబంధించిన అధికారిక ప్రకటనను డైరెక్టర్ నెల్సన్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన సమాచారం ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతోంది. నటుడు రజనీకాంత్ ప్రస్తుతం కూలీ చిత్రంలో నటిస్తున్నందున, తదుపరి చిత్రం 2025 మార్చిలో విడుదల కానుందని వార్తలు వచ్చాయి. దీని తర్వాత జైలర్ 2 2026 దీపావళికి విడుదల కానుంది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో 2023లో విడుదలైన జైలర్ సినిమాకు ప్రజల నుండి భారీ స్పందన లభించింది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రజనీకాంత్‌తో పాటు వినాయక్, రమ్యకృష్ణ, మైర్నా మీనన్, సునీల్, యోగి బాబు, తమన్నా నటించారు. రజనీకాంత్ 169వ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. యాక్షన్ ,క్రైమ్ కథాంశాలతో విడుదలైన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద రూ.600 కోట్లకు పైగా వసూలు చేసింది. అలాగే సినిమాలో నటి తమన్నా ప్రత్యేక పాటలో డ్యాన్స్ చేసింది. బియాండ్ బిలియన్ల మంది వీక్షకులను దాటింది. నేటికీ ఇంటర్నెట్‌లో ట్రెండింగ్‌లో ఉంది.



## మోహన్ బాబుకు చుక్కెదురు..!

### బెయిల్ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు.. నెక్ట్స్ ఏంటి..?



మీడియాపై దాడి, హత్యాయత్నం కేసులో నటుడు మోహన్‌బాబుకు చుక్కెదురైంది. మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది.. టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం మోహన్‌బాబు మళ్లీ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.. దీనిపై ధర్మాసనం సోమవారం విచారించింది. మోహన్‌బాబు ఇండియాలోనే ఉన్నట్టు అఫిడవిట్ దాఖలు చేశారు.. తన మనవరాలిని చూసేందుకు దుబాయ్ వెళ్లి తిరుపతి వచ్చినట్టు అఫిడవిట్‌లో మోహన్ బాబు పేర్కొన్నారు. మోహన్‌బాబు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆయన తరుపు లాయర్ వాదనలు వినిపించారు.. కాగా.. దీనిపై హైకోర్టు న్యాయమూర్తి స్పందిస్తూ.. మోహన్‌బాబు మెడికల్ రిపోర్ట్ చూపించాలని కోరారు. కాగా.. మోహన్ బాబు దాడిలో గాయపడిన జర్నలిస్ట్ రంజిత్ స్టేట్‌మెంట్‌ను జీపీ కోర్టుకు సమర్పించారు.. వాదనల అనంతరం బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. జల్‌పల్లిలోని ఇంట్లోకి తనను రానివ్వలేదంటూ మంచు మనోజ్ మీడియాను తీసుకుని ఆ ఇంటి దగ్గరికి వెళ్లారు. ఈ క్రమంలో ఆవేశంగా వచ్చిన మోహన్‌బాబు..తన స్పందన తీసుకోవడానికి ప్రయత్నించిన టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై తీవ్రంగా దాడి చేశారు. ఈ ఘటనలో మోహన్‌బాబుపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం మోహన్‌బాబు విజ్ఞప్తిని తోసిపుచ్చింది. మరోవైపు మోహన్‌బాబు, మనోజ్ వివాదంలో ఇప్పటికే పోలీసులు 3 లు నమోదు చేశారు. ఇక జర్నలిస్టుపై దాడి కేసులో సినీనటుడు మోహన్‌బాబుపై కేసు నమోదు చేశామని చట్ట ప్రకారం ఆయనపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.. తెలంగాణ డీజీపీ జితేందర్. జల్‌పల్లిలో మీడియాపై దాడి, హత్యాయత్నం కేసులో మోహన్‌బాబు ఇప్పటికింకా ఎంక్వయిరీ ఫ్రేమ్‌లోకి రాలేదు. డిసెంబర్ 24వ తేదీ వరకు ఆయనకు టైముంది. ఈ క్రమంలోనే హైకోర్టు బెయిల్ పిటీషన్ ను కొట్టివేయడంతో మోహన్ బాబు బుధవారం పోలీసుల విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని చెబుతున్నారు.

## అబ్బబ్బ.. ఏం వయ్యారం..!

ఎన్ని సినిమాలు చేసినా.. చాలామంది హీరోయిన్లకు స్టార్ స్టేటస్ అంత తొందరగా రాదు. ఆ హిట్ ఇచ్చే సినిమా పడితేనే గానీ.. ఆమె ఓవర్‌నైట్ స్టార్‌గా మంచి గుర్తింపు తెచ్చుకోలేదు. కానీ కొందరికి ఆ ఒక్క హిట్టు చిత్రం పడినా.. అదృష్టం కలిసిరాదు. ఆ కోవకు చెందిన భామ.. ఈ అమ్మడు. సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఏడాది అవుతోంది. బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అందుకుంది. అయితేనేం ఈ ముద్దుగుమ్మకు అదృష్టం కలిసిరాలేదు. మరే సినిమా అవకాశాలు ఇంకా తలుపు తట్టలేదు. మరి ఇంతకీ ఆ అప్సరస మరెవరో కాదు సంగీర్తన విపిన్.

కేరళకు చెందిన ఈ కుట్టి.. గతేడాది 'నరకాసుర' అనే చిత్రంతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఆశించినస్థాయిలో విజయం సాధించలేకపోయింది. దీంతో తమిళంలో 'హిగుటా', 'కదువెట్టి' అనే రెండు చిత్రాల్లో నటించింది. ఇవి కూడా సంగీర్తనకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టలేదు. అలాగే ఈ ఏడాది తెలుగులో చేసిన 'ఆపరేషన్ రావన్' చిత్రం కూడా ఫెయిల్ అయింది. అయితేనేం ఆ తర్వాత తెలుగులో సుహాస్ సరసన 'జనక అయితే గనక' అనే సినిమా సంగీర్తనకు హిట్ ఇవ్వడమే కాదు.. ఓవర్‌నైట్‌లోనే స్టార్ స్టేటస్ తెచ్చిపెట్టింది. ఈ సినిమాలో అమ్మడి నటనకు మంచి మార్కులు పడటమే కాదు.. వరుసగా అవకాశాలు వచ్చిపెడతాయని అందరూ అనుకున్నారు. కానీ అమ్మడికి హిట్ దక్కినా అదృష్టం కలిసిరాలేదు. మరే ఆఫర్స్ తలుపు తట్టలేదు. కాగా, సోషల్ మీడియాలో ఈ అప్సరస ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. లేట్ ఎందుకు మీరూ ఓ లుక్కేయండి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,